చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

సంవత్సర చందా	రు 6-0-0 —	అర్ధసంవత్సరం చందా	రు 3-8-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—		ఆదివారం సంచికగాక—	
సంవత్సరానికి	రు 26-0-0	సంవత్సరానికి	రు 20-0-0
అర్ధసంవత్సరం	13-8-0	ఆరుమాసాలకు	10-4-0
3 మాసాలకు	6-12-0	3 మాసాలకు	5-4-0

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 28-3-1945 No, 296

భారతప్రభుత్వ ఆర్థికబిల్లు నిరాకరణ

రాజప్రతినిధి సిఫార్సు నిరుపయోగం

కేంద్రశాసనసభలో ప్రభుత్వపక్షానికి ఓటమి

ఢిల్లీ, మార్చి 27: వైస్రాయి ఆర్థికబిల్లును తిరిగి అసెంబ్లీ సభవారికి స్వయంగా సిఫార్సుచేసి నివేదించాడు. రెండవ పర్యాయం నేడు వోట్లు గైకొనబడెను. రెండోసారి కూడా నిరాకరింపబడెను.

ప్రతికూలురు 57, అనుకూలురు 50 మాత్రమే. నిన్న అసలు బిల్లును 8 వోట్ల మెజారిటీతో నిరాకరించినారు.

ఆర్థికపత్రం నిరాకరింపబడెను

ఢిల్లీ, మార్చి 26: నేడు ఢిల్లీ అసెంబ్లీలో 1911 సం॥పు భారతీయ సైన్య శాసన సవరణచట్ట మొకటియును (2) 1932 సం॥ భారతీయ విమానదళ శాసన సవరణ చట్టమొకటియును ప్రతిపాదింపబడినవి.

సైన్యంలో పనిచేయుచున్నట్టి కమీషన్డు ఆఫీసరు ఎవరైనా మరణించినయెడలను లేదా పర్విసుబడిన పరాయెడలను ఆతనితాలూకు చరాస్తిని పరిష్కారం చేసేబాధ్యత ప్రస్తుత నిబంధనలనుబట్టి కమాండింగు ఆఫీసరుదై యున్నది. సదరు ఆఫీసరుకు యితర పనుల తొందర్లు అనేకం ఉంటాయి గనుక యిట్టి చరాస్తుల పరిష్కార వ్యవహారమును చూచుచుండుటకు ఒక కమిటీ ఉండవలెనని యీ సవరణచట్టములలో నిబంధింపబడినది.

ఆర్థిక పత్రచర్చ

ఆర్థిక పత్రమును బాహుళ్యముగా విమర్శిస్తు అసెంబ్లీ సభలో నేడు ఆఖరు రోజు చర్చ జరిగింది. ఖా॥ బాహర్జీగారు (నేషనలిస్టు పార్టీ నాయకుడు) ఉపన్యసిస్తూ యిలా అన్నారు:—

శత్రువును జయించిన పిమ్మట శాంతిని సాధించినారా మిత్రరాజ్యాల వారు అనే విషయంవారు సామ్రాజ్యకాంక్షను, రంగు భేదవైషమ్యాలను విడనాడి నస్వదేశవిశదం కాగలదు. బ్రిటిషువారు భారతదేశ విషయములో ఎటువంటి ధోరణ అవలంబిస్తారో దానిని బట్టియే వారి సద్భావములు సత్సంకల్పములు వెల్లడి అవుతాయి 40 కోట్ల మంది ప్రజలు దాస్యంలో ఉంటే స్థిరమైనశాంతి లోకానికి ఉండగలదా? భారతదేశం రూ 250 కోట్లు యుద్ధ ఖర్చు క్రింద దేశరక్షణ కోసం వెచ్చించడం చాలా మితిమీరిన విషయం. అమెరికా ఇంగ్లండులు ఇంతకన్న ఎక్కువ వెచ్చిస్తున్నవి. నిజమే కాని, భారతదేశంలో మనిషి 1 కి సగటునఉన్న ఆదాయంఎంత ఆ దేశాలలోఉన్న సగటుఆదాయంఎంత? ఆ లెక్కలు గమనిస్తే ఇది చాలా దారుణమైన పైకివ్యయం. కనుక యీ ఆర్థిక పత్రమును నేను ప్రతిఘటిస్తున్నాను.

మస్లింలీగు వైఖరి

మస్లింలీగు డిప్యూటీ నాయకులగు నవాబ్జాదాలియాకతాలీఖాన్‌గారు రుపన్యసిస్తూ యిలాచెప్పారు.

మస్లింలీగు సరుకు అయిపోయిందని ప్రభుత్వశిష్యులగు ఖరేగారు అన్నారు. కాని ఆ మాట అబద్ధం. ముస్లింలీగుకు కావలసినంత అంగబలం ఉంది. ఏ విధమైన ప్రజాభిమానం, అంగబలంలేని అనాథలవలె ఉండేవారు ప్రభుత్వకర్గ సభ్యులేగాని మేముకాదు. అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీతో ముస్లింలీగు ఏకమవుతున్నదనిన్ని యీ రెండు పార్టీలకు ఒక రహస్యమైన ఒడంబడిక ఏర్పడినదనిన్ని ఖరేగారు ఒక కట్టుకథ కల్పించారు. దేశంలో అపారమైన పార్టీ బలంగల రెండు పెద్ద పార్టీల నాయకులు రహస్యమైన ఒడంబడికలను చేసికొనజాలరు. హిందూ మహమ్మదీయ సఖ్యత ఏర్పడాలంటే, కాంగ్రెసును లీగును మధ్య సంధికుదురవలెను.

కాంగ్రెసును పీడించవలెనే అభిప్రాయం మాకులేదు. మమ్ములను పీడించుటకు కాంగ్రెసు పూనుకొనజాలదు. ప్రజలకు మేము చేయదగిన సేవ చేయుటకు ఇక్కడ ఉన్నాము. ప్రభుత్వవర్గసభ్యులు తాము యీ ప్రభుత్వ కార్యనిర్వాహణం కోసం యీ పదవులను

(2 వ పేజీ చూడుడు)

వ్యవసాయ కళాశాల

బెజవాడవద్ద స్థలపరీక్ష

బెజవాడ, మార్చి 26: వ్యవసాయ కళాశాలకు స్థలనిర్ణయం చేసేనిమిత్తం మద్రాస్ ప్రభుత్వ వ్యవసాయశాఖాధిపతి బి. విశ్వనాథంగారు డెప్యూటి డైరెక్టరుతోసహా వచ్చి గుంటూరు జిల్లాలోని వట్టిప్రూడిని, బెజవాడకు ఆవలివైపున కృష్ణ ఒడ్డునఉన్న నీలాసగరాన్ని చూచారు. ఈ సాయంత్రం బందరుగోడ్డుమీది పడమటిలంక గ్రామంవద్ద పొలాలు కళాశాలకు వీలుగా ఉండునేమో వెళ్లిచూచారు. రేపు ఉయ్యూరు పరిసరం చూచివస్తారు.

గాంధిజీ వేసవిమకాం

ఆంధ్రదేశమువచ్చే అవకాశము

బెజవాడ, మార్చి 26: గాంధిమహాత్ముడు ఈసుండు వేసంగిని ఆంధ్రదేశములో గడుపునని తెలియుచున్నది. ఆయన బహుశః పశ్చిమగోదావరిజిల్లా, భీమవరంలో మకాం చేయును. అచ్చట డా॥ కృష్ణరాజుగారు ఒక ప్రకృతి చికిత్సాలయమును జయప్రదంగా నడుపుచున్నారు. మహాత్ముడు కంపిన కొంతమంది రోగుల కచ్చట వ్యాధి నివారణ మయ్యెను. ఇప్పుడు ఆంధ్రదేశములో వర్తమానించుచున్న శ్రీకనూ గాంధిగారు ప్రత్యేకంగా భీమవరం సందర్శించిరని ఈ సందర్భమున చెప్పవచును.

వినయాశ్రమమునకు ఆహ్వానము

గుంటూరుజిల్లా యందలి సముద్రతీర ప్రదేశమున వినయాశ్రమములో ఈ వేసంగిని గడుపకలసినదని మహాత్ముడికి ఆహ్వానము గావింపబడినట్లు మహాత్ముని యితీవల దర్శించిన ఆంధ్రరాయబారులలో నొకరి మూలమున తెలియుచున్నది.

(ఈవిషయము ఆంధ్రపత్రిక 28వ తేది సంచికలో ప్రకటింపబడినది)

లాలా ధనిచంద్ మరణము

లాహోరు, మార్చి 26: పంజాబు సెంట్రల్‌లో కాంగ్రెసుపక్ష సభ్యుడగు లాలా ధనిచందుగారు నేటి మధ్యాహ్నము తన స్వగృహములో, స్నానపుగదియందు మరణించిరి. ఆయనవారల్లు స్నానపు గదితలుపు తట్టగా లోపలినుండి సమాధానము రాకపోవుటవల్ల వారు తలుపు బద్దలుకొట్టి లోపలికి పోయిరి. ఆయన చచ్చిపడియుండెను. లాలాగారి వయస్సు 76

ఆస్ట్రియావై విజృంభణలో సోవియట్‌సేనల విజయాలు

చాలా ముఖ్యమైన పట్నాలు పట్టుబడ్డాయి

మాస్కో, మార్చి 26: మార్షల్ మాలినొవస్కీ బలగాలు బుడాపెస్టుకు ఉత్తరాన 74 మైళ్లలో చెకస్లొవాకియాలోనున్న బన్‌స్కా-బిస్ట్రికాను వశపర్చుకొన్నాయనీ, మార్షల్ టోల్‌బుకిన్ బలగాలు ఆస్ట్రియా సరిహద్దున తూర్పున 38 మైళ్లల్లోనున్న పాపాను పట్టుకొన్నాయనీ, డెవెన్సెర్ అనేపట్నంబుడాపాలోబడిందనీ మార్షల్ స్టాలిన్ ప్రకటించాడు.

టోల్బుకిన్, మాలినొవస్కీ, కోనీవ్ బలగాలు నాలుగు ముఖాలుగా ఆస్ట్రియా మీదికి విజృంభిస్తున్నవి. ఈవిజృంభిణ ఒకచోట ఆస్ట్రియా సరిహద్దుకు 35 మైళ్లలో సాగుతున్నది.

డాన్యూబుకు ఉత్తరాన రష్యనులు కొత్త విజృంభణ ప్రారంభించారని జర్మన్ వార్తాసంస్థ సైనిక వ్యాఖ్యాత ప్రకటించాడు. హంగరీ స్లొవాకియా సరిహద్దు దిశగా దినుపర్ నద్దర ఈ దండయాత్ర ప్రారంభమైందిట. లేవాకు వైపు తిన రష్యనులు చిన్న స్థావరాన్ని ఏర్పాటు చేసుకొన్నారట గాని నిలుపుకోలేకపోయారట.

మార్షల్ మాలినొవస్కీ బలగాలు శీతకాల విజృంభణ చివరలో ప్రోన్ నదిని దాటాయి కాని, తర్వాత వెనక్కు తగ్గవలసి వచ్చింది.

ప్రోన్‌నది ఎస్టర్‌గామ్ దగ్గర డాన్యూబులో కలుస్తోంది.

ఆస్ట్రియా యుగోస్లావ్ సరిహద్దున ప్రజల పోరాటాలు జరుగుతున్నట్లు యుగోస్లావ్ రేడియో ప్రకటన. జాగ్రెబ్, సైబెరుకుల మధ్యనున్న బిహాక్ పట్నంపై తీవ్రముట్టడి జరుగుతున్నది. వీధి పోరాటాలు జరుగుతున్నాయి.

అటు, డాన్జిగ్ పరిసరమైన ఆలివా రవ్వన్న వశమైంది. రొకస్సవస్కీ బలగాలు డాన్జిగ్ వాయవ్య శివార్లలోకి విజృంభిస్తున్నాయి.

సోవియట్ సైనికశాఖ ప్రధానాధికారి, మార్షల్ వాసిలీ కోవ్ మరణించారని మాస్కో రేడియో ప్రకటించింది.



82-వ ఏట లాయడ్ జార్జి మరణం

ప్రథమ ప్రపంచసంగ్రామంలో బ్రిటిష్ ప్రధాని

క్రిసీత్, మార్చి 25: డేవిడ్ లాయడ్‌జార్జి ఈరోజు ఇక్కడ మరణించాడు. ఇతడు ప్రముఖ బ్రిటిష్ రాజకీయవేత్త. గతయుద్ధంలో ప్రధానిగా పనిచేసి బ్రిటనుకు విజయాన్ని చేకూర్చిన ప్రతిభాశాలి. వయస్సు 82 సంవత్సరాలు.

డేవిడ్ లాయడ్‌జార్జి జనవరి 17, జనవరి, 1863; మాంచెస్టర్‌నగరంలో తండ్రి-విలియంజార్జి- కాల్నెర్‌కు చెందినవారు. కార్నర్ వాక్ పైర్‌లో ఎలిమెంటరీ స్కూలు హెడ్‌మాస్టర్‌గా పనిచేసిన తండ్రి, లాయడ్‌జార్జి చిన్నతనంలోనే చనిపోయాడు.

లాయడ్‌జార్జి 1884 లో 'సాలిసిటర్' పరీక్షలు ప్యాసైనాడు. చిన్నతనంనుంచి రాజకీయాలంటే ఆసక్తి మెండు. 1890 లో పార్లమెంటుకు రాడికల్ పక్షం తరపున సభ్యుడైనాడు. 1905 లో బ్రిటిషు వ్యాపారశాఖాధ్యక్షుడుగా నియమితుడైనాడు. ఇది మంత్రి హోదాగల పదవి. తర్వాత కోశాంగశాఖామంత్రిగా వున్నప్పుడు నేషనల్ ఇన్సూరెన్స్ స్కీమును ప్రతిపాదించి, పార్లమెంటులో నెగ్గించాడు. ఒక నియోజకవర్గం తరపున పార్లమెంటులో ఇతణ్ని 54 సంవత్సరాలపాటు సభ్యుడుగా ఎన్నుకోవడం అపూర్వమైన విషయమే.

1915 లో ప్రపంచ సంగ్రామం రాగానే లాయడ్ జార్జిని బ్రిటిషు మందుగుండు శాఖామంత్రిగా నియమించడం జరిగింది. 1916 లో యుద్ధశాఖా మంత్రిగానూ అదే సంవత్సరంలో ప్రధానిగానూ నియమితుడైనాడు. 1922 వరకు ప్రధానిగా పనిచేశాడు. అటుతర్వాత ఇకడు మంత్రివర్గంలో ఏ పదవినీ స్వీకరించలేదు. "వార్ మెమోయర్స్" అనే ఉద్గ్రంథ రచనకు పూనుకొని పూర్తి చేశాడు.

ఇతనికి రెండు వివాహాలు. రెండవ వివాహం గత సంవత్సరమే జరిగింది. మొదటి భార్య డేమ్ మార్గరెట్ లాయడ్ జార్జి 1941 లో మరణించింది.

రాజకీయ రంగంలో వుండగానూ దాన్ని వదిలిన తర్వాతనుకూడా ఇతడి దృష్టిని వ్యవసాయం విశేషంగా ఆకర్షించింది.

డేవిడ్ లాయడ్‌జార్జి కుమారుడు మేజర్ గ్విలిం డాయడ్ జార్జి. ప్రస్తుత బ్రిటిషు మంత్రివర్గంలో వంటచెరకు శాఖామంత్రి. కుమార్తె లేడీ మిగాన్ లాయడ్‌జార్జి కూడా కామన్సుసభ్యురాలే. 1945 జనవరిలో బ్రిటిషుప్రభుత్వం డేవిడ్ లాయడ్‌జార్జి! 'ఎరల్' బిరుదు ఇచ్చింది

డేవిడ్ లాయడ్‌జార్జి ఇటీవల కొన్ని రోజులుగా అస్వస్థుడై వున్నాడు. ఇది వరలో తనకు కార్యదర్శినిగా పని చేసిన స్త్రీని ఇతడు గత సంవత్సరంపెళ్లివివాహమాడాడు. ఆమె సానకాలంలో ఈమె భర్తవద్దనే వున్నది.

లాయడ్‌జార్జిశవాన్ని ఉత్తరవేల్స్‌లో సమాధి చేస్తారని తెలుస్తున్నది. 'టైమ్స్' 'డెయిలీ మెయిల్' మొదలైన బ్రిటిషు పత్రికలు తమ సంతాపాన్ని తెలియజేస్తూ ప్రకటనలు చేసినవి. ప్రధాని చర్చిల్, లాయిడ్‌జార్జి ఉభయులూ సమాన ప్రతిభాశాలురని ఈ పత్రికలు శ్లాఘిస్తున్నవి.

సీబూ దీవిపై మిత్రదండయాత్ర

అమెరికనులు దిగుతున్నారు

న్యూయార్కు, మార్చి 27: ఫిలిప్పీన్స్ లలోని సీబూదీవిపై మిత్రసేనలు దిగుతున్నవని టోకియో రేడియో ప్రకటిస్తున్నది. మిత్ర నౌకాదళాలు ముందు ఫిరంగికాల్పులు జరిపినవనీ, తర్వాత సైనికులు దిగడం ప్రారంభించారని తెలుస్తున్నది. టోకియో రేడియో ప్రకటించిన ఈ వార్త నిజమైతే, మిత్రసేనలు ఇప్పటివరకు 9 ఫిలిప్పీన్ దీవులపై అమెరికన్ సేన దిగినట్లు సీబూ దీవి పొడవు 100 మైళ్లు; వెడల్పు బహుతొడ్డి.

క్యూషోపై విమానదాడి

వాషింగ్టన్, మార్చి 27: జపాన్‌ద్వీప సముదాయానికి చెందిన క్యూషోపై 150 గాలికోట విమానాలు దాడిచేసినవని అమెరికా యుద్ధశాఖ ప్రకటన.

వెంటనే స్వరాజ్య మొసంగవలెను

అ. భా. క్రైస్తవమహాసభాధ్యక్షుని కోర్కె

హైదరాబాదు, మార్చి 26: నేటి సాయంకాలము శ్రీ ఎస్. బాలసింగప్ సత్యనాదారుగారు అ. భా. క్రైస్తవ మహాసభకు అధ్యక్షత వహించుచు వెంటనే భారతదేశమునకు స్వరాజ్య మొసంగవలెననియు, కాంగ్రెసు నాయకులను మరతు లేమియు లేకుండ విడుదల చేయవలెననియు కోరి. భారతదేశ విభజనమును ఆయన తీవ్రముగా ప్రతిఘటించెను. "దేశము భిన్నాభిన్నమగు దృశ్యమును మన సంఘమువారు వీక్షింగ గోరుట లేదు. భారతదేశమునందలి అన్ని జాతులవారు ఒక్క రాజకీయస్థలో ఏకమగు దృశ్యమును వీక్షింపగోరుచున్నారు' అని చెప్పిరి. దేశమునందలి అన్ని మతములవారు సోదరభావమునన, సుహృద్భావమున ఏకము కావలసినదని ఉద్బోధించిరి.

'భారతప్రజలకు వెంటనే స్వరాజ్య మొసంగవలెనని మనము ఆందోళన చేయవలెను. బ్రిటిషు కామన్ వెల్తులో భారతదేశమునకు గౌరవప్రదమగు స్వతంత్రమును అగు స్థానమొసంగవలెను. భారత నాయకులను ఖైదుచేయుట గొప్ప పొరబాటు. వారిని మరతులేమియు లేకుండ విడుదలచేయవలెను' అని అధ్యక్షుడు చెప్పెను.

క్రైస్తవులకుగల ఆనేక యిబ్బందులను గూర్చి ఆయన ప్రస్తావించి వానిని ప్రభుత్వమువారు తొలగింపవలెననికోరిరి. సంఘమునందలి వివిధ తెగలవారు పరస్పరమున మెలంగవలెనని ఉద్బోధించిరి.

క్రైస్తవులయెడల నిజాంప్రభుత్వం ఉదారవైఖరి

ఆహ్వాన సంఘాధ్యక్షులగు సి. సి. పాలుగారు ప్రతినిధుల నాహ్వానించుచు, క్రైస్తవుల యెడల నిజామ్ ప్రభుత్వము వారవలంబించుచున్న ఉదార వైఖరికి కృతజ్ఞత తెలిపిరి. ప్రభుత్వమువారు ఉదారమగు వైఖరి నవలంబించుట వల్ల సంస్థానము నందలి క్రైస్తవులు ఉన్నతదశలో నున్నారనియు, తమ మత సంస్థలను, వైజ్ఞానిక సంస్థలను క్రైస్తవులు అత్యంత లాభదాయకమగు విధానమున అభివృద్ధి చేసికొన గలుగుచున్నారనియు చెప్పిరి. (అ. ప్రె.)

అ. భా. చేనేత సంఘం

బొంబాయి, మార్చి 26: భారతప్రభుత్వంవారు త్వరలో ఒక అఖిలభారత చేనేత సంఘాన్నొకదాన్ని ఏర్పాటు చేయబోతున్నదని తెలుస్తోంది. చేనేతపారిశ్రామికులకు కేంద్రప్రభుత్వం ఇచ్చే గ్రాంటులుసరిగా వినియోగపడ్యేటట్లుచూడడం ఏ ప్రాంతానికి ఎంతనూలు అవసరమో సింఫార్సు చేయడం, రంగులూ, రసాయన ద్రవ్యాలు పొందడంలో చేనేత కారకులకు తోడ్పడడం, చేనేత బట్టలకు మంచి మార్కెటు లభించేటట్లు చేయడం ఈ సంఘం చేయవలసిన పనులు.

చైనాలో జపాన్ వారి ఉద్ధృత విజృంభణ

చుంకింగ్, మార్చి 26: పీపింగ్ హాంకోలైలుమార్గానికి పడమటను హ్యోరెన్, హ్యూనాన్ రాష్ట్రాల జపాన్ వారు ప్రారంభించిన కొత్త విజృంభణ ఉద్ధృతంగానే ఉన్నదనీ జపాన్ బలగాలు లోహోలోని విమానాశ్రయానికి 50 మైళ్ల లోపున ఉన్నాయనీ తెలుస్తోంది. ఇచాంగ్ తరపున పల్లెటూళ్లలో భీకరమైన యుద్ధం జరుగుతోంది

దేశోద్ధారక, కళాప్రపూర్ణ శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుగారి వర్ధంతి

శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు తమ సర్వస్వాన్ని ఆంధ్రుల విజ్ఞానానికి, జాతీయజీవన వికాసానికి ధారపోసిన విశ్వదాత, ఆంధ్రప్రజలలో జాతీయ చైతన్యాన్ని రేకెత్తించే ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించి, రాని కొక నిర్మాణమూవా న్నిచ్చిన భాగ్యశాలి. ఉత్తమ నాటకాల ద్వారా ప్రజాప్రబోధానికి ముందంజవేసిన నటకాగ్రేసరుడు, సూత్రధారుడు. భారత స్వాతంత్ర్యోద్యమంతోపాటు ఆంధ్రోద్యమాన్ని కూడా శిరసా వహించిన దేశోద్ధారకుడు!

ఈ మహాపురుషుడు 1867 మే 15 వ తేదిని కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, ఎలకుర్రు అగ్రహారంలో జన్మించారు. చిన్నతనంలోనే సంస్కృతం చదువారు. తరువాత ఆంగ్లవిద్య నభ్యసించారు.

కొన్నాళ్లు కలకత్తాలోను, బొంబాయిలోను పెద్ద పెద్ద వర్తకులవద్ద పని చేసి పొందిన అనుభవాన్ని వినియోగించుకొని, ఆంధ్ర వ్యాపార సంస్థలకు ఆదర్శ ప్రాయమైన అమృతాంజనం డిపోను స్థాపించారు.

విద్యార్థి దశలోనే బందరులో హిందూ థియేటరును స్థాపించిన ఈ కళాప్రియుడు, ప్రభుత్వ దాస్యాన్ని ఇచ్ఛగించక స్వతంత్ర జీవనాన్ని అలవరచుకొన్న ఈ స్వాతంత్ర్యప్రియుడు 1908 లో బొంబాయినుండి 'ఆంధ్ర వార పత్రిక' ను వెలువరించారు. మన పూర్వుల మహత్తరమైన సంస్కృతి నంతా విస్మరించి విదేశ దాస్యాంధకారంలో తెన్నుగానక పరితపిస్తున్న ఆంధ్ర లోకానికి క్రొత్త వలుగులు చూపారు. స్వాతంత్ర్య పతాక ఎత్తారు. తరువాత 1914 లో ఆంధ్ర వార పత్రికను దిన పత్రికగా మార్చి, మద్రాసునుండి ప్రకటించి, క్రిందటి మహాయుద్ధ కాలంలో ఆంధ్రుల

(2 వ పేజీ చూడుడు)

దేశోద్ధారక వర్ధంతి

నెల్లూరు, మార్చి 26: ఈ ప్రాంతపు శ్రీ గీతా భక్తసంఘంవారి యాజమాన్యాన శ్రీ కాశీనాధుని నాగేశ్వరరాయ వర్ధంతి జరిగింది. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారు పంతులుగారిని గురించి మాచ్చటిస్తూ వారి స్మారకచిహ్నం ప్రతి ఆంధ్రనగరంలోనూ నెలకొల్పవలెనన్నారు. సభాధ్యక్షుడు దుగ్గిళ్ల సుబ్రహ్మణ్య శర్మగారు పంతులుగారి కీర్తి ప్రశంసచేశారు. యాచింపగా రిదే దోషమన్నంత ఉదారస్వభావము పంతులుగారికి ఉండేదని శ్రీమతి వెంకటనారాయణగారు చెప్పారు. అభివందనాలతో సభ పూర్తయింది.

అ. భా. క్రైస్తవ మహాసభ

సభ్యత్వ నమోదు

ఆంధ్ర రాష్ట్రమునందు అ. భా. క్రైస్తవ మహాసభ సభ్యత్వ నమోదు ఈ క్రింద తెలిపిన ప్రదేశములలో జరుగును.

ఏప్రిల్ 1	కాకినాడ
,, 2	రాజమండ్రి
,, 3	ఏలూరు
,, 4	విజయవాడ
,, 5	గుంటూరు
,, 6	నరసరావుపేట
,, 7	ఒంగోలు
,, 8	నెల్లూరు
,, 9	కావలి
,, 10	గూడూరు
,, 11	తిరుపతి
,, 12	చిత్తూరు
,, 13	కడప
,, 14	కర్నూలు
,, 15	నంద్యాల
,, 16	అనంతపురం
,, 17	గుత్తి
,, 18	కదిరి
,, 19	పుట్టపర్తి
,, 20	మదనపల్లి
,, 21	పలమనేరు
,, 22	కుప్పం
,, 23	వి. కోట
,, 24	పుంగనూరు
,, 25	తిరుపత్తూరు
,, 26	వేలూరు
,, 27	రాణిపేట
,, 28	అరక్కోణం
,, 29	పెరంబూరు
,, 30	మద్రాసు

S. S. S.

కొద్దిమొత్తముల కూడబెట్టు విధానము

మరచిపోవద్దు!

,, ఒక అణా కాసుతో ఉపయోగ మేమన్న
,, ఏమి లేదని జవాబిచ్చె నొక్కండు
,, నీ వీ అణాలనే నిలువజేసినచో
,, పశులువాటిని వృధాపరచితేనేమి
,, అజ నీకు రూపాయ లమరిచిపెట్టు
,, అజ నీకు బంగారమై కూడివచ్చు
,, కనుక నీవు అణాల కనుపెట్టుకొన నవి
,, నీ ముసలితనమున నిన్ను కనిపెట్టు.

అణాలు కూడబెట్టి సేవింగ్సు స్టాంపు తెచ్చి నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.

అధికారము పొందిన ఏజంట్లవద్దను, పోస్టాఫీసులలోను, సేవింగ్సు బ్యూరోలలోను దొరకును.

A.A & S. N. S. 12

గంటబపంచాంగం

పార్థివ సం॥ అధిక చైత్ర శు॥ పూర్ణిమ 1945 సం॥ మార్చి 28 బుధవారం

బు॥ పూ రా 10-54 ఉ ఘ ప 1-44 వర్జ్యం రా 10-58 మొ 12-33 వరకు.

బు॥ ప్రథమ మార్చి 29 గురువారం

గు॥ ప్ర రా 12-46 హ సా 4-5 వర్జ్యం రా 12-58 మొ 2-39 వరకు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ అధికచైత్ర శు॥ పూర్ణిమ బుధవారము

ప్రభుత్వ పరాజయం

నేడు అధికారం వహించివుండే కేంద్రప్రభుత్వం భారత ప్రజల విశ్వాసాన్ని ఎంత మాత్రమూ చూరగొనడం లేదని ఇదివర కెన్నిమారులో రుజువు చేయబడ్డది. ఇప్పటి భారతశాసనసభా సమావేశంలోనే ప్రభుత్వం వారనేకసార్లు వోడింపబడినారు. ఒక్కొకరోజున రెండేసి, మూడేసి మారులు ప్రభుత్వం వోడిపోవటం కూడా సంభవించింది. తన ప్రభుత్వం ఇన్నిసారులు ఓడింపబడటంచేత, ఈ అవమానాన్ని భరించలేక, ఏదొకవిధంగా భారతసమస్యను పరిష్కారంచేసే తలంపుతో వేవెల్ ప్రభువు లండనుకు బయలుదేరి వెళ్లినట్టు భావించేవారుకూడా లేకపోలేదు. ఈవూహ ఎంతవరకు నిజమైనదో చెప్పలేము. నిజమో, అనిజమో అసంఖ్యాకమైన ప్రభుత్వ పరాజయములవల్ల మాత్రం వేవెల్ ప్రభువు ఆత్మసంతృప్తి చెందలేడు. రాజప్రతినిధి ఈ దేశంలోవుండగా జరిగిన పరాజయాలు చాలవేమో అన్నట్టు, ఆతడు లండనుచేరిన పిమ్మటకూడా నిన్న భారతశాసన సభలో ఆర్థికబిల్లుపై ఎనిమిదివోట్ల భేదంతో ప్రభుత్వంవోడిపోయింది. పార్లమెంటరీ సంప్రదాయాలను గౌరవించేటటువంటివన్నీ, బాధ్యతాయుతమని అనిపించుకొనేటటువంటివన్నీ, ఏ ప్రభుత్వానికైనా ఇప్పటికెన్నడో అధికారభ్రష్టత కలిగివుండేది. కాని, బాధ్యతా విరహితమైన నేటి భారతప్రభుత్వానికి మాత్రం సభ్యతాచిహ్నములైన అలాంటి సంప్రదాయాలు వర్తించవు. అందుచేతనే ప్రతివిషయములోనూ పరాజయం పొందికూడా, భారతప్రభుత్వం అధికారంలో కూర్చొగలిగింది.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జరగబోవు నానారాజ్య సభకు భారతదేశం తరఫున ప్రజావిశ్వాసాన్ని కోలుపోయిన ప్రభుత్వ కార్యవర్గసభ్యులిద్దరిని ప్రతినిధులుగా నియమించారు. వీరి ప్రాతినిధ్యస్వభావాన్ని సభలో చర్చించటానికిగాను కేంద్రశాసనసభ్యులు అవకాశమడిగినారు. స్టేటుకౌన్సిలులో ఇదేవిధమైన తీర్మానాన్ని చర్చించేటందుకు ప్రభుత్వం వారికి అభ్యంతరం లేకపోయింది. కాని, భారతశాసనసభలో మాత్రం ప్రభుత్వం వారి విషయం చర్చించటానికి అనుమతించలేదు. కారణం సులభంగా గ్రహించవచ్చు. అట్టి అవకాశమిచ్చినట్లయిన ప్రజాప్రతినిధుల సంఖ్య అధికంగా వుండే భారతశాసనసభలో ప్రభుత్వం వారి చర్య ఖండించబడక తప్పదు. కాబట్టి చర్చకు అవకాశమే లేకుండా చేశారు. కాని, ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలో కాంగ్రెసు, ముస్లింలీగు పక్షములవారందరూ శాన్‌ఫ్రాన్సిస్కో ప్రాతినిధ్యాన్ని గురించి ప్రత్యేకం చర్చించారు. అందుచేత ఆర్థిక బిల్లుపై ప్రభుత్వంవారికి కలిగిన వోటమి శాన్‌ఫ్రాన్సిస్కో ప్రాతినిధ్యంపైన కేంద్రశాసనసభవారి అభిశంసనంగాకూడా భావించవచ్చు.

రైనునదిదాటిన మిత్రసైన్యాలకు సందేశమంపుతూ బ్రిటిషు ప్రధానామాత్యుడు చర్చిల్ 'మానవకోటియొక్క స్వాతంత్ర్యంకోసం పోరాటం సాగిస్తున్నాము' చెప్పినమాటలను శ్రీ భూలాభాయి దేశాయిగారు సభలో ఉద్ఘాటించారు. 'మానవ స్వాతంత్ర్యం' కోసంభారతీయులీయుద్ధంలో లక్షలకొలది సైనికులను బలిజేస్తున్నారు. కోట్లకొలది ధనరాసులను కుమ్మరిస్తున్నారు. కాని, భారతీయులుమాత్రంమానవకోటి క్రిందికి రారు! చర్చిల్‌గారికి లక్ష్యప్రాయమైన 'మానవస్వాతంత్ర్యం' 40 కోట్ల భారతప్రజలకు వర్తించదు! బ్రిటిషు రాజనీతిలోగల ఈ వైపరీత్యాన్ని కాంగ్రెసు నాయకుడు కడునిపుణంగా వెల్లడిచేసినాడు. ప్రభుత్వసభ్యులిందుకు నిరుత్తరులైనారేగాని సమాధానం చెప్పటానికి సాహసించలేదు. సుపరిపాలనంకంటే స్వపరిపాలన ఉత్తమమని అర్థికసభ్యులంగీకరించినారు. కాని, 40 కోట్ల ప్రజలకు ప్రభుత్వమంటూ ఏదొకటి వుండకతప్పదుగదా అని వాదించారు. పరిపాలనా బాధ్యతను వహించేటందుకు కాంగ్రెసు సమర్థమైనదని, తదితర ప్రజాపక్షములుగాని ఎన్నడూ వెనుదీయలేదు. ఎనిమిది రాష్ట్రములలో కాంగ్రెసువారు రెండున్నర సంవత్సరాలు జయప్రదముగా పరిపాలనము కొనసాగించి వుండలేదా? రాష్ట్రాలలోగానీ, కేంద్రంలోగానీ కాంగ్రెసువారు నామమాత్రమైన అధికారంగాక, నిజమైన అధికారాన్ని వాంఛించినారు. ప్రభుత్వమే అందుకియ్యకొనక, కాంగ్రెసు సహకారాన్ని నిరాకరించింది. అప్పుడావిధంగా ప్రవర్తించి, ప్రజాప్రతినిధులు నేడు తమతో సహకారం చెయ్యడం లేదనిన్నీ, అందుచేత తామే ఏదొకవిధంగా ప్రభుత్వాన్ని నిర్వహించక తప్పదనీ మాట్లాడటం శ్వేతజాతుల ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని ఏరువుపెట్టడం తప్ప వేరుకాదు. పరిపాలనాధికారాన్ని ప్రజల హస్తగతంజేసి, బ్రిటిషువారు తొలగిపోవలసిందని తీర్మానించినందుకే వేలకొలది కాంగ్రెసువారిని ప్రభుత్వం వారు కారాగారాల పాలుచేశారు. అదే ప్రభుత్వం కత్యంతరం లేక పోబట్టి నేడు తాము అధికారంలో వున్నామని చెప్పిన చెప్పవచ్చుగాక, నమ్మగలవా రుండవద్దా? ఇప్పటికైనా మించిపోలేదు. భారత స్వాతంత్ర్యాన్ని అంగీకరించి, అధికారంయావత్తూ ప్రజాయత్తంచేయటానికి బ్రిటిషుప్రభుత్వం సిద్ధపడినట్లయితే ప్రజాప్రతినిధులు పరిపాలన బాధ్యతను వహించగలరు. ప్రభుత్వంవారిందకు సంసిద్ధులేనా?

ఆర్థికబిల్లు నిరాకరణ

1 వ పేజీ తరువాయి

స్వీకరించుటవల్ల భారతదేశ స్వాతంత్ర్యోద్యమమునకు తోడ్పడుచున్నామని వాదించుచున్నారు. కాని యిది పట్టి దుర్భరమే. "మీరు ఇక్కడ యీ పదవులలో ఉండడంవల్లనే యుద్ధానికి కావలసిన సహాయం ఇండియావల్ల లభిస్తున్నదనుకొనుట కూడా పట్టిదుర్భరమే. సరియైన సత్తాగల భారతీయులు ముఖ్యంగా విమానశాఖలోని సైనికఉద్యోగాలకు రావడం లేదని యుద్ధశాఖా కార్యదర్శి మొన్న నీమధ్యనే అన్నాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం లేనంతకాలము ఖజానాశాఖాధ్యక్షుడు ఎంతో పక్షపాతంగా ఉన్నప్పటికీ ప్రజలను తృప్తిపరచజాలడు. తాను త్రికరణశుద్ధిగా వ్యవహరించానని ఆత్మసంతృప్తి అయినకు ఉంటే చాలు.

సర్ జే. పి. శ్రీవాస్తవగారు: ఆ సూత్రం కార్యవర్గంలోని భారతీయ సభ్యులకుకూడా వర్తిస్తుందా? (సభలో నవ్వు)

నవాబ్జదాగారు: కార్యవర్గంలోని భారతీయ సభ్యుల రాజకీయ జీవితం అస్తమించినతర్వాత, అప్పుడు వారెంత త్రికరణశుద్ధిగా వ్యవహరించిరో ఆశ్చర్యాంతం అప్పుడు అర్థమవుతుంది. ఆ రోజున వారి బాగోగులు విమర్శించి ఉపన్యసిస్తాను. (సభలో నవ్వు)

సర్ జ్వాలాప్రసాద్ గారు:—అయితే, ఆ పని మీరు చేయడానికి ఇంకా చాలా కాలం గడవాలి.

ముస్లింలీగు యుద్ధ కార్యములకు విముఖంగాలేదు. కాని, సరియైన ప్రభుత్వాధికారం చేతిలో లేకుండా ముస్లింలీగు పార్టీవారు ఏమిన్నీ తోడ్పడజాలరు. సైనిక వ్యయము విషయములో ప్రభుత్వమువారు ఏ విధమైన యుద్ధ సన్నాహముల కొరకైయీ ఖర్చును ఉద్దేశించి యున్నారో యీ సభలోని పార్టీ నాయకులకైనా అంతరంగికంగా తెలియజేయలేదు.

సాన్‌ఫ్రాంసిస్కో సభా ప్రతినిధులు

సాన్‌ఫ్రాంసిస్కో సభకు భారతదేశం తరఫున పంపబడుచున్న ప్రభుత్వ నియోజకసభ్యులు ఏ భారతదేశానికి ప్రతినిధులుగా పోతున్నారు.

జ్వాలాప్రసాద్ గారు:- అఖండ భారతదేశానికి ప్రతినిధులుగా పోతున్నారు.

నవాబ్జదాగారు:- బ్రిటిషు తుపాకులతో అణచియుంచిన భారతదేశానికి ప్రతినిధులుగా పోతున్నారు. కాని, నిజమైన భారతజాతికి ప్రతినిధులుగా వెళ్లడం లేదు. వారు ఆ సభలో యే ప్రమాణ పత్రముల మీద సైనా సంతకం చేసైనా భారతజాతి ఆ ప్రమాణ పత్రములను శిరసావహింపరు.

భూలాభాయి దేశాయిగారి యుపన్యాసం

కాంగ్రెసుపార్టీ నాయకులైన భూలాభాయి దేశాయిగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు: శాన్‌ఫ్రాంసిస్కో సభకు భారతదేశాభిమానియైన వాడు ప్రతినిధిగా వెళ్లితే ముందుగా చెప్పే విషయమేమంటే, భారతదేశాన్ని బ్రిటిషువారు ఎంత తాము స్వతంత్ర రాజ్యంగా ప్రకటిస్తేనేగాని, నేను సభలో భారతదేశ ప్రతినిధిగా నిలవ్వండ లేను. స్వతంత్ర రాజ్యాలు ప్రతినిధులకే ఆ సభలో అర్హత కలదు.

"మానవస్వాతంత్ర్యం కొరకై గొప్పగా పోరాడి రైనునదిని దాటిన సేనలకు సర్వవాదములు" అని బ్రిటిషు ప్రధానియైన చర్చిలుగారు రైనునదిని దాటిన మిత్రసేనలకు సందేశం పంపించారు. కాని ఆయన నిష్కల్మషంగా సందేశమీద చేయుచేసి యీ యుద్ధం మానవస్వాతంత్ర్యం కోసమే చేస్తున్నానని చెప్పగలడా? మేము మనుష్యులముకామా? నేను మనిషిని. నేను మనిషినికాదనిన్నీ మాకు స్వాతంత్ర్యం అక్కరలేదనిన్నీ ఈ సభలో కూర్చున్న ప్రభుత్వ సభ్యులెవరైన అనగలరా? చర్చిలు చెప్పేవన్నీ దొంగమాటలు అని యీ సభవారు అన్నిదేశాలకు ఒక అర్జంటు తంతివార్త పంపించాలి. ఇప్పుడు జరిగేయుద్ధం మానవకోటి స్వాతంత్ర్యంకోసం కాదు. మా స్వాతంత్ర్యం కోసం మేము పోరాడవలెననిచెప్పి చివరకు యీ యుద్ధం అయినతర్వాత మాకు స్వాతంత్ర్యం లభించదు. ప్రపంచ శాంతి కోసం సాన్‌ఫ్రాంసిస్కోసభ జరుపుచున్నారా? అమెరికా ఇంగ్లాండు రష్యాల శాంతికోసమే ఆసభ జరుపుచున్నారా? వైనాశాంతిఅనేది సందేహాస్పదమే. వెనుకటియుద్ధం పూర్తికాగానే సంధిపత్రంమీద భారతీయుని చేతకూడా సంతకం చేయించారు. కాని జనీవాసభలో స్వతంత్ర రాజ్యాల సమస్యలే చర్చింపబడుచున్నాయి. అస్వతంత్ర రాజ్యాల సమస్యలు చర్చింపబడనున్నాయి. "ఈ యుద్ధంలో మీరు మాకు తోడ్పడుటలేదు. గనుక మీరు మాతో సమానులుగా ఉండజాలరని సర్ ఏలాఖ్ కారోగారు అన్నారు. అలాగయితే మీదేశపు జనాన్ని తెచ్చుకొండి! మీదేశపు సైనికులను తెచ్చుకోండి. కాని ఇండియాసైకం ముట్టుకోవద్దు యీ యుద్ధంకోసం.

ఖజానాసభ్యుని ప్రత్యుత్తరం

ఖజానా సభ్యులైన సర్ జెరిమా రెయిస్మనుగారు సభ్యుల ఉపన్యాసాలకు సమాధానమిస్తూ యిలాచెప్పారు:—

ప్రభుత్వ ప్రతికూల పక్షమువారందరూ కలిసి యీ ఆర్థిక పత్రమునకు ప్రతికూలంగా వోటుచెయ్యడానికి నిశ్చయించుకున్నారు. యీతీరుగా ప్రత్యేకంగా ఏర్పడడం వల్ల దేశంలో ఎటువంటి భావాలు కలుగునో మీరు గ్రహించాలి. మరొకరి నుంచి ప్రభుత్వకంటె మన సొంత ప్రభుత్వం మంచిదనే సూత్రంఉంది. కాని, ప్రభుత్వమే లేనిదానికంటె ఏదో ఒక ప్రభుత్వం ఉండడం మంచిదనే సూత్రం ముందుగా అంగీకరించాలి. ప్రస్తుతం ప్రభుత్వచక్రం సాగుటకు యిప్పుడున్న ప్రభుత్వవర్గంలోని భారతీయ సభ్యులు చాలా తోడ్పడుతున్నారు. కాని, వీరుచేసే సేవకు దేశం వీరియెడల కృతజ్ఞత చూపించడం లేదు.

సైనికశాఖావ్యయం విషయంలో ఏ ఖర్చు ఎందుకొరకై చేయబడుతున్నదో తేటతెల్లంగా చెప్పడం గాని, చెప్పి ఒప్పించడంగాని కష్టం. భారతదేశానికి యీ యుద్ధంతో ప్రసక్తి ఉండకూడదని వాదించే టటువంటి మీకు నచ్చజెప్పడం చాలాకష్టం. ప్రభుత్వవర్గం చేసేపని అంతా కలిత్వమని మీరు అపవాద పుట్టించి ప్రభుత్వాన్ని అల్లరి చెయ్యాలనే సంకల్పంతో వ్యవహరిస్తున్నారు కనుక మీకు మేము జవాబు చెప్పలేము. మీకూ మాకు ఎక్కడా మనస్సు కలియలేదు.

మనుసుచేదాగారు ఆధూరకల్పనలు చేయడంలో నిధి. ఆపార్థాలన్నీ ఆయనలో మూర్తీభవించి ఉన్నవి.

లియాకతాలీఖానుగారు చెప్పినట్లుగా నామనస్సు నిష్కల్మషంగానే ఉంది. నేను భారతదేశానికి అన్యాయం చేయకుండానే యుద్ధన్యాయములోని పద్దులను భారతదేశం ఎంతవరకు భరించునో ఇంగ్లాండు ఎంతవరకు భరించాలో నిర్ణయించాను. ఏకమిటీ ఎదుటనైనా నన్ను పరీక్ష చేస్తే జవాబు చెప్పగలను. 1943-44 సం॥లో ఇండియా యుద్ధరక్షణశాఖా వ్యయం రూ 774 కోట్లు అందులో రూ 378 కోట్లు ఇంగ్లాండు భరించింది.

1945-46 సం॥లో, దేశరక్షణ శాఖా వ్యయము పెరిగి రూ 901 కోట్లు అందులో ఇంగ్లాండు వంతు రూ 489 కోట్లు. సగంకంటె తక్కువ ఇండియా భరిస్తోంది.

అమెరికాతో ఒడంబడిక వ్రాసికొనకుండానే అరువుకపులు పద్ధతిగా అమెరికానుంచి సరకులు ఇండియాకు సప్లయి అవుతూ ఉన్నాయి. ఇండియానుంచి అమెరికాకు వాపసు అరువుకపులు పద్ధతిగా అమెరికాకు కావలసిన సరకులు రవాణా అవుతున్నాయి. ఈ విధంగానే ఒడంబడిక కాగితాలు లేకుండా మరికొన్ని రాజ్యాలుకూడా అమెరికాతో వ్యవహరిస్తున్నాయి. ఈ అరువుకపులు లెక్కల జాబితాలను నియోగిగారు అడిగినారు గనుక త్వరలోనే నివేదిస్తాను.

బెజవాడ మ్యునిసిపాలిటీ

వ్యవహారాల గొడవ

బెజవాడ, మార్చి 22: ఈ మ్యునిసిపల్ కౌన్సిల్‌లో చైర్మన్‌కు మెజారిటీ లేక రెండు మీటింగులు వాయిదాపడినవి. ప్రభుత్వంవారు త్రిప్పిపంపిన బడ్జెటును వారు కోరినట్లు ఇంతవరకూ సవరించి పంపలేదు.

చైర్మన్‌ను మ్యునిసిపాలిటీల శాసనం 18 బి ప్రకారం తొలగించమని 10 మంది కౌన్సిలర్లు కలెక్టరుకూ, ప్రభుత్వంవారికీ వ్రాసినట్లు తెలుస్తుంది. 11 మంది కౌన్సిలర్లు చైర్మన్‌పైఅవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తూ సబ్ కలెక్టరుకు వ్రాసినట్లున్నూ తెలుస్తున్నది. మ్యునిసిపల్ మార్కెట్ టెండర్లలో తక్కువ టెండర్ అంగీకరించుటం నష్టం. కనుక పదరు తీర్మానం రద్దు చేయమని కోరుతూ మునిసిపల్ సభ్యుడు నుమ్మిడిదల సుబ్బారావుగారు ప్రభుత్వానికి తంతియాలకంగా తెలిపి వెంటనే మార్కెట్ ను స్వాధీనం చేసుకోగోరారు. ఇదే సందర్భంలో మునిసిపాలిటీ మీద దావాకు నోటీసు ఇచ్చినట్లున్నూ తెలుస్తున్నది.

ఛైర్మన్ మీద అవిశ్వాసతీర్మానం

ఏప్రిల్ 12 న ప్రత్యేక సమావేశం

బెజవాడ, మార్చి 26: ఈ మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మన్ అంటే విశ్వాసంలేదని తెలుపుతూ 19 మంది కౌన్సిలర్లు వైస్ ఛైర్మన్ అధ్యక్షతన సబ్‌కలెక్టరుకు పంపిన నోటీసు విషయం చర్చించటానికి ఏప్రిల్ 12 న మునిసిపలు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తూ సబ్‌కలెక్టరు నోటీసులు పంపాడు.

ఈ కౌన్సిల్ ప్రభుత్వంవారు నామినేట్ చేసినది. మొత్తం 30 మంది సభ్యులున్నారు. అవిశ్వాస తీర్మానానికి 15 మంది సభ్యులు నోటీసు ఇస్తేచాలునుగాని తీర్మానం నెగ్గడానికి 18 మంది ఓట్లు కావలెను.

స్వామినాథన్ కేసు

అప్పీళ్ల అనుమతి: కుట్రనేరం లేదని తీర్పు

చెన్నపురి, మార్చి 27: స్వామినాథన్, అయ్యరి రామయ్యల్ల కుట్రనేరం చెయ్యలేదని రాజమండ్రి సెషన్స్ జడ్జి విధించిన శిక్షనూ, జరిమానాలను రద్దుచేస్తూ, న్యా॥ నాథ్సువర్తు, న్యా॥ మహబుద్దీన్ గారలు వాళ్ల అప్పీళ్లకు అనుమతినూ ఇవాళ తీర్పు చెప్పారు. రెండో ముద్దాయి పై వ్యక్తిగతంగా పెండింగులో ఉన్న ఛార్జీలకు అతను భద్రాచలం సబ్ డివిజనల్ మేజస్ట్రేటుకు సమాధానం చెప్పుకోవలెననీ, హైకోర్టు రెండవ అసిస్టెంటు రిజిస్ట్రారుకు తృప్తికరమైన బాండునివ్వవలెననీ న్యాయమూర్తులు చెప్పారు. మొదటి ముద్దాయి రెండోముద్దాయిని పూర్తిగానమ్మి, తన విధిని ఉల్లంఘించడమే తప్పితే, డబ్బు ఏమీ తినియ్యలేదనీ, ప్రభుత్వంవారి డబ్బు తినియ్యటానికీ ముద్దాయి లిద్దరూ డబ్బు తినేశారనటానికి ఋజువులేదనీ చెప్పారు.

తీర్పు 61 పేజీలు ఉన్నది. అది చదవటానికి గంటపైగా తీసుకుంటుంది.

పర్వత దేవరపల్లి హత్యకేసు

చెన్నపురి, మార్చి 26: అనంతపురం జిల్లా పర్వత దేవరపల్లిలో 31-5-44 తేదీన జరిగిన కొట్లాటలో కొన్నూరప్ప అనేవాడు హన్నప్పను రాలుపెట్టి కొట్టేసరికి అతని తలపగిలి తర్వాత చచ్చిపోయాడని ప్రాసిక్యూషను వారు కేసు పెట్టారు. అనంతపురంజిల్లా సెషన్సుజడ్జి అతనికి 7 ఏళ్లు శిక్షవేశాడు న్యా॥ చంద్రశేఖర అయ్యరుగారు అప్పీలులో మూడేళ్లకు శిక్షను తగ్గించారు.

కీ॥ శే॥ బి. వి. గోపాలకృష్ణరావుగారు

మదరాసు, మార్చి 26: చన్నపురి ఆంధ్రమహాసభ స్థాపకులలో నొకరగు శ్రీ బొద్దికూరపాటి వెంకటగోపాలకృష్ణరావుగారి మరణమునకై విచారము దెల్పుచు, వారి ఆత్మకు శాంతికోరుచు, వారి స్మారకార్థమును సభలో స్థాపించుటకు నిన్న సాయంకాలం ఆంధ్ర మహాసభలో జరిగిన బహిరంగసభయందు తీర్మానించబడెను. కె. వెంకటస్వామినాయుడుగారు అధ్యక్షత వహించిరి గోపాలకృష్ణరావుగారు కళాపోషణయే తమ జీవిత పరమావధిగ పెట్టుకొన్న త్యాగజీవియనియు, నాటక సమాజములు నడపించువారు వారి నాదర్శంగా పెట్టుకొని పనిచేయుదురనని యు చెప్పిరి.

శ్రీ బి. యస్. మూర్తి, ఆర్. పార్థసారథి, యు. రామానుజరావు నాయుడుగార్లు కీర్తిశేషులనుగురించి మాట్లాడిన పిమ్మట రామానుజరావు నాయుడుగారి కార్యదర్శిత్వమున, స్మారకనిర్మాణోపసంఘం స్థాపించబడెను.

గండికోట ప్రాజక్టు

నెల్లూరుకి గూడ వర్తించును

గండికోట ప్రాజక్టు విచారణ నిరమించి, నెల్లూరుజిల్లా కది వర్తింపదను వార్తలు అసత్యమనియు, ఆ ప్రాజక్టు గూర్చి విచారణ జరుగుచున్నదనియు, నెల్లూరుజిల్లా మినహాయింపబడదనియు, నేను శ్రీ దేవరామచంద్రరెడ్డిగారు దర్శింపగా, అడ్వయిజరు రామమూర్తిగారు తెలిపిరి.

సారాదుకాణాల వేలం

ప్రభుత్వానికి యీ యేడు 1 కోటి అదనం రాబడి

మదరాసు, మార్చి 20: మదరాసు రాష్ట్రంలో సారాయి గంజాయి మున్నగు దుకాణాల వేలం పాటలవలన ప్రభుత్వం వారికి నిరిటికన్న యీ యేడు సుమారు రూ 1 కోటి అదనం రాబడివచ్చును. మార్చి 10 వరకు వెల్లిన దుకాణముల 1945-46 సం॥నకు అమ్మకం విలువ యీ దినున తెలుపబడెను. (పక్కన నిరిటి (1944-45 సంఖ్యలు తెలుపబడినవి.)

ఆరకు:—రూ 2,98,88,920 (రూ 2,31,76795) 4815 దుకాణములలో 4681 అమ్ముడయినవి.

గంజాయి:-రూ 35,11,469 (రూ 21,44,388) 457 దుకాణాలలో 455 అమ్ముడయినవి.

నల్లమందు:-రూ 29,59,382 (రూ 27,63,484) 477 దుకాణాలలో 450 అమ్ముడయినవి.

విదేశీసారా:-రూ 21,69,972 (రూ 14,42,052) ఉన్న 33 దుకాణాలు అమ్ముడియినవి.

నిరిటికన్న సుమారు 90 లక్ష లధిక రాబడి వచ్చినట్లు పై సంఖ్యలు తెల్పుచున్నవి. మిగిలినవి అమ్ముడయినచో మొత్తం 1 కోటి ఎక్కువ రాగలదు.

అధ్యాపకుల సభ

మార్చి 31 ఆంధ్రవిశ్వవిద్యాలయము కాలేజీ టీచర్ల నూడో సమావేశం. బెజవాడ. అధ్యక్షుడు యస్. పార్థసారథి నాయుడుగారు.

జెంగాలు గవర్నరు

పరిపాలనా విధానం తెలిసికొనుటకు వచ్చిరి

మదరాసు, మార్చి 25: గౌ॥ ఆర్. జి. కానేగారు, బెంగాలు గవర్నరు అరివారం నాడు మదరాసువచ్చి గిండీలో ప్రభుత్వ అతిథిగా నున్నారు.

సరిహద్దులో కాంగ్రెస్ అధికార స్వీకరణము

శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారి సంతసము

బెజవాడ, మార్చి 26: ఆంధ్ర స్వరాజ్య పార్టీ అధ్యక్షులగు శ్రీ జి. వి. సుబ్బారావుగారు ఒక ప్రకటన గావించుచు సరిహద్దు రాష్ట్రములో కాంగ్రెసువారు తిరిగి మంత్రి పదవులను స్వీకరించినందుకు సంతసము వెలిబుచ్చుచున్నారు. త్వరలో తక్కిన రాష్ట్రములలో ఏదో ఒక రూపమున కాంగ్రెసు మంత్రివర్గములు పునః స్థాపితమగునని ఆశించుచున్నారు. ఐనప్పటికి క్రొత్త మంత్రివర్గములు మిశ్ర మంత్రివర్గములుగా నుండవలెననియు, జనమును విశేషముగా సైన్యములో చేర్పుటకును, యుద్ధగృహిని భాగుగా ప్రోత్సహించుటకును అవి అంగీకరింపవలెనని అభిప్రాయపడుచున్నారు.

మంత్రివర్గం కూడదు

బెజవాడ, మార్చి 26: కాంగ్రెస్ కార్యసంఘ సభ్యులు విడుదలై మంత్రిపదవి స్వీకారం నిర్ణయించవలసిన వారేగాని మరెవరికీ ఆ అధికారం లేదని అఖిల భారతీయ విద్యార్థి కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి యస్. వి. ప్రసాదరావుగారు ప్రకటిస్తున్నారు. సరిహద్దు రాష్ట్రంలో విశేష హేతువులవల్ల మంత్రివర్గం ఏర్పడిందని వీరు అభిప్రాయపడుతున్నారు.

బెదిరిన చిరుతపులి

బెజవాడ, మార్చి 26: ఈ ఊరికి సమీపాన మొగలరాజపురం కొండ మీద చిరుతపులి బెదిరి వచ్చి మేకను పందిని చంపి చాలా మందికి కనబడిన సంగతి తెలిసి సబ్ కలెక్టరు రెండు రోజుల నుంచి మాటు పెట్టి ఉన్నారు. కాని చిరుతపులి కొండ దిగి రాలేదు.

తిరుపతి కళాశాల

తిరుపతి, మార్చి 21: మద్రాసు విశ్వవిద్యాలయ కమిషన్‌వారు ఇక్కడ పెట్టబోయే కళాశాలను ప్రాచ్యకళాశాలా భవనములలో ఉంచవలెనని శిఫారసు చేశారు. స్త్రీలకు సౌకర్యాలు లేవు. గనుక చేర్పుకోరు. ఇప్పటికి 450 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంటుంది. దేవస్థానకమిటీ సభ్యులు, కమిషనరు సిండికేటు ఎన్నుకొనే ఒకరు కలిసి కాలేజీ కమిటీగా ఉంటారు.

దేశోద్ధారక వర్ధంతి

1 వ పేజీ తరువాయి

జ్ఞానానికీ, జాతీయ విశ్వాసానికీ వీరు చేసిన సేవ అపూర్వం, ఆంధ్రుల లలిత కళలకు ప్రత్యేక పత్రిక శాలనే అంకితాన్ని ప్రప్రథమంగా నుత్రించి, 1924 లో 'భారతి' మాసపత్రికను స్థాపించారు. జాతీయోద్యమానికీ, ఆంధ్రోద్యమానికీ, కళాభ్యుదయానికీ పత్రికలు చేసిన సేవ ఆంధ్రులకు చిరస్మరణీయం. ఇంతేగాక, ఆంధ్ర గ్రంథమాలను స్థాపించి, బహుసంఖ్యల మీద బహుగ్రంథాలను వ్రాయించి, ప్రకటించి ఆంధ్ర సారస్వతానికి శ్రీ పంతులుగారు ఎంతగానో తోడ్పడ్డారు. శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు తలపెట్టిన 'ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము'ను చేపట్టి కొంతవరకు నిర్వహించారు.

వీరు కేవలం సారస్వత కళాసమయాలలో కృషిచేయడమే కాక, ప్రఖ్యాత జాతీయ నాయకులై, ఆంధ్ర జాతీయ తకు రూపురేఖలు తీర్చిదిద్దిన మహాపురుషుడు 1930 ఉప్పుసత్యాగ్రహం రోజుల్లోను, 1932 శాసనోల్లంఘనకాలంలోను శ్రీ నాగేశ్వరరావుగారు స్వాతంత్ర్య యోధులకు మార్గదర్శకులై ప్రభుత్వనిర్బంధానికి గురియైనారు.

ఈ కళావేత్త, కళాపోషకుడు, కళాప్రపూర్ణుడు, దేశసేవకుడు 1933 ఏప్రిల్ 11 వ తేదీన భౌతిక జీవితాన్ముగించారు. వీరి జీవితాదర్శాలను సంస్మరించుకొని, వీరి ఉత్తమ జాతీయ సంప్రదాయములను అలవరచుకొని, ఆంధ్ర జాతి ఎంతో అభ్యుదయం చెందవలసి ఉన్నది.

కనుక, శ్రీ దేశోద్ధారక నాగేశ్వరరావుగారి పవిత్ర వర్ధంత్యుత్సవాన్ని నవ్య సాహిత్య పరిషత్సభ్యులూ, ఆభ్యుదయ రచయితలూ తదితర సాహిత్య సమితులతోను, సంఘములతోను కలిసి ఆంధ్రదేశమంతటా ఏప్రిల్ 11 వ తేదీని జయప్రదంగా జరుపవలెనని ప్రార్థన.

కైలికిచర్ల వెంకటరత్నం,
కార్యదర్శి, నవ్యసాహిత్య పరిషత్తు.
తుమ్మల వెంకటరామయ్య,
కార్యదర్శి, ఆంధ్ర అభ్యుదయరచయితల సంఘం.

సంపాదకీయ లేఖలు:

గుండ్లకమ్మ ప్రాజక్టు

ఆర్యా,

కర్నూలు జిల్లాలో కంభం చెరువుకు అలుగుగాబయులు వేసి గుండ్లకమ్మనది అనేక మెలికలు తిరిగి అట్లిట్లిగా గుంటూరు జిల్లాలో వినుకొండ, ఒంగోలు తాలూకాలలో ప్రవేశించి, దేవరంపాడువద్ద సముద్రంలో కలిసింది. నందమైళ్లకు పైగా ప్రవహించినా ఒక మార్కాపురం చెరువు క్రింద 1500 ఎకరాల సాగు తప్ప మిగతా ఎక్కడా ఉపయోగపడలేదు.

ఈ నదికి ప్రాజక్టుకట్టే విషయమై 1906 నుండి ఆలోచన సాగుతున్నది. వినుకొండ తాలూకా చివరలో తంగిరాల వద్ద ఈ ప్రవాహానికి అడ్డుగట్టి ప్రాజక్టు నిర్మించవలసియుంది.

ఈ ప్రాజక్టు నిర్మాణానికి 62 లక్షల రూపాయిలు వ్యయం అవుతుంది. దీని క్రింద వినుకొండ తాలూకాలో కొప్పుకొండ, నీలగంగవరం, రెండు గ్రామాలు సూన్నె ఒంగోలు తాలూకాలో అలూరు, క్రొత్తపట్నంవద్ద అల్లూరు, చేజర్ల, చేకూరుపాడు, కరవదిగద్దన్న జాపరాజుపల్లె, దేవరంపాడు, దొడ్డవరం, ఏడుగుండ్లపాడు, ఎంట్లూరు, ఎర్రగుడిపాడు, ఇనమెనమెళ్లూరు, కందుటూరు, కనపర్తి, కొలచకోట, కొప్పోలు, లింగంగుంట, నుద్దిపాడు, మైనంపాడు, మల్లవరం, సుంగమూరు, మర్లపాడు, ముక్తినూతలపాడు, నేలుటూరు, ఒంగోలు, పాదర్తి పెదకొత్తపల్లి పేర్నమెట్ల, తిమ్మాయపాలెంవద్దనున్న రామాయపాలెం, రాచవారిపాలెం, త్రోవగుంట, ఉలిచి, వెలంపల్లి మొత్తం 34 గ్రామాలు సాగుకిందికి వస్తవి. మొత్తం 13000 ఎకరాలు సాగు అవుతుంది.

ఒంగోలు తాలూకా తనుసుప్రాంతం, అచట మైనరు చెరువులు తక్కువే మొత్తం తాలూకాలో భవనాశి పెద్దచెరువు, దీని కింద సాగుఅవుతున్నది 800 ఎకరాలు మాత్రమేకాని సాగుకావలసింది 1500 ఎకరాలువరకున్నట్లు ప్రభుత్వం అంచనా వేసింది. తాలూకాలో మైనరు చెరువులు 38 ఉన్నవి. వాటిక్రింద 2271 ఎకరాలు సాగుకావాలి. కాని అందులో 2000 కన్నా ఈరోజు సాగుకావడంలేదు. అధికాహారోత్పత్తికై ఆందోళనచేస్తూ ఈ ప్రాజక్టునుకూడా అధికాహారోత్పత్తికై వెంటనే యుద్ధమధ్యలోనే ప్రారంభించవలెనని ఆందోళన చేయవలసియుంది.

వావిలాల గోపాలకృష్ణయ్య,
పత్తేపల్లి.

ఖాదీ, గ్రామపరిశ్రమలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్

సరళవిధమైన చర్మవ్యాధులకు
గుడ్‌విన్ శ్యాండల్ ఆయింట్‌మెంటు

Goodwin SANDAL OINTMENT
Improves COMPLEXION PREVENTS PIMPLES
Heals CUTS, BURNS, ULCERS, ITCH, RASHES

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
ది గుడ్‌విన్ ట్రేడింగు కంపెనీ,
105, నైనియప్పనాయకన్ వీధి,
తపాలాపెట్టె 540, సి. టి. మదరాసు.

BOARDING & LODGING

ఉత్తమమైన హిందూహోటల్ లో
బసచేయుడు. ప్రశాంతమైన స్థలము
అన్ని సౌకర్యములు కలిగిన గదులు. హోటల్
బృందావన్, కేన్‌కోర్సు రోడ్, హైగ్రౌండ్సు
పైనుంటుంది.

ఘనసారవందిని

కళగలు, అంటు, గనేరియాకు వజ్రాయుధం -
అనుపాన వందిని సహా రూ. 2—8—0.
పి. శ. ఏ. అండ్ కో., పెరియేరి, నెల్లూరుజిల్లా.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

విజయసిందూరము
రిజిస్టరు
స్త్రీలహిస్టీరియా, కుసుమ
వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు:- ఏలూరు.

ప్రకటన

మద్రాసు అండ్ సదర్న్
మరాటా రైల్వే

ఈ పత్రికలో 8—3—45 తేదీన ప్రచురింపబడిన ప్రకటన సందర్భములో, టెండరుదారు లందరికి యిదివరలోనే తెలియపరచిన దేమనగా, కాలిన కార్డు కణికలను యేగుట, బూడిద తీసివేయుట గురించిన కంట్రాక్టులు, పాతవి ప్రకటించినట్లు 1-4-45 నుండి కాక, 1-5-45 నుండి మాత్రమే అమలులోనికి వచ్చును. కంట్రాక్టు 1-5-1945 నుండి 31-3-46 వరకు అనగా పదకొండు మాసములు మాత్రమే అమలులో నుండును.

గెలుపొందిన టెండరుదారు, తన ఆస్తిగా పుంచుకున్న 1" కంటె తక్కువ వైశాల్యగల కణికలమయములో, సదరు టెండరుదారుని 11/12 వంతు సొమ్ము అట్టి కణికల కొనుగోలు ఖరీదుగా లెక్క చూచుకొనబడును.

గెలుపొందిన టెండరుదారులను సెలెక్టు చేసికొన్నతరువాత, గెలుపొందని టెండరుదారుల సెక్యూరిటీ డిపాజిటు మామూలు ఆచారప్రకారము వాపసు చేయబడును.

E. L. ROBERTS,
Chief Operating Superintendent.
Madras, 23rd March 1945.

ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్

స్థాపితం. 1923

సీజన్ డిపాజిట్లు

అన్ని బ్రాంచీలలోను యీ దినవ రేట్ల ప్రకారము తీసికొనబడుచున్నవి.
3 మాసములకు— 2 3/4% వంతున
4 నుంచి 6 మాసములకు 3% వంతున
అన్ని డిపాజిట్లు 30—9—1945 తేదీతో ముగియును.

వారణాసి కృష్ణమూర్తి,
జనరల్ మేనేజరు.



భారత విమాన దళపు శక్తి. ఈ అద్భుత శక్తియే భారత విమాన దళము ఇప్పుడు వున్నంత ఉత్తమముగా నుండుటకు కారణము. ప్రపంచములోని రాజ్యములకు కొత్త ఎల్లలు వచ్చుచున్న ఈ చరిత్ర ప్రసిద్ధిగల రోజులందు విమాన బలముబట్టి గెల్చువారికి, ఓడిపోవువారికి తేడాయుండును. భారత విమానబలము మిత్రరాజ్య విమాన దళములతో కలిసి జపానువారికి తన సాహసమును చూపుచున్నది. తనకు యివ్వబడు ఉత్తమ శిక్షణవల్లనే ఆకాశమున అధిక శక్తి సంపాదించగల్గినదని జపానువారికి చూపుచున్నది.

యుద్ధానంతరము ఉద్యోగమును గురించికూడ ఆలోచించుటకు ఇదే సమయము!

* భారత విమాన దళములో యివ్వబడు శిక్షణ, అందులో కలుగు అనుభవము, యుద్ధానంతరము పౌరజీవితములో మంచి ఉద్యోగమును సంపాదించుకొనుటకు అర్హతనిచ్చునని

* తమ కంట్రోలులో యున్న అనేక శాఖలలో యుద్యోగములందు ఖాళీ వచ్చినచో యుద్ధము ముగియువరకు వాటిని అటులనే యుంచుటకు ప్రభుత్వము గ్యారంటీ యిచ్చినది. సైన్యములలో పనిచేసివచ్చినవారు వీటియందు నియమించబడుదురు.

* ప్రభుత్వపు ధనములో కొన్ని వృత్తులకో, ఉద్యోగములో కొందరు సైనికులకు శిక్షణ యిచ్చు నిమిత్తము ప్లానులు తయారు చెయ్యబడుచున్నవి.

* యూనివర్సిటీ విద్యార్థులయినచో, యుద్ధానంతరము తమ విద్యను సాగించుకొనుటకు సౌకర్యములు యేర్పాటు చెయ్యబడెను. సరియైన వివరములను మీ యూనివర్సిటీ అధికారులవద్దనుంచి తెలుసుకొనవచ్చును.

ఈ కూపనును చింపుము. దానిని మీరు సమీపమున యున్న ఆ. డి. (పైమానికులు) రిక్రూటింగు ఆఫీసరుకు పోస్టులో పంపుము. ఆయన మీకు దరఖాస్తు కాగితమును పంపును. అందు షరతులను, భారత విమాన దళములో పైమానికులుగా పని చేయుటకు నిబంధనలును యుండును.

పేరు _____
అడ్రసు _____

భారత విమాన దళమునకు కావలసినవారు.

మంచి ఆరోగ్యము కలిగి, దృష్టిదోషము, చెవుడు లేకుండ. 17½-28 మధ్య వయస్సు గలవారు కావలెను. వారు విమానములో పెళ్ళగల క్రమము అగి గలిగి యుండవలెను. ఇంగ్లీషును వ్రాయుట, చదువుట తెలిసియుండి, మొత్తముమీద మంచి విద్య యుండవలెను.

మీ కూపనును దగ్గరలోని ఆ. డి. ఆర్. ఓ. కు పంపుడు.
ఎ. ఏ. ఎఫ్. ఇ. టి. (పైలట్సు) రెక్రూటింగు ఆఫీసరు,
పురుషుల వైన్సు, వాంట్‌రోడ్, మదరాసు.

1529 TG

12-వ నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ

మందుముల నరసింగరావుగారి అధ్యక్షోపన్యాసము

(మార్చి 21, 22, 23 తేదీలలో ముడికొండలో జరిగిన మహాసభలో చేసిన ఉపన్యాసభాగాలు)

దాదాపు 25 సంవత్సరముల నుండి నిజాం రాష్ట్రాంధ్రదేశములో మన యీ ఉద్యమము సాగుచు నేను అద్భుతమైన ప్రజాఉద్యమముగా పరిణమించినది. మనల నెదుర్కొనుచున్న సమస్యలు మరి తెలంగాణా ప్రాంతీయులకు మాత్రమే సంబంధించినవి కానప్పటికి రాష్ట్రములో మన మధికసంఖ్యాకులుగా నుండుటచే మనపై ఎక్కువ భారము, ఎక్కువ బాధ్యత ఉన్నది.

ప్రస్తుతము మనల నెదుర్కొనుచున్న సమస్యల గురించి ఆలోచించుటకు పూర్వము ఆంధ్రోద్యమము గురించి నా యభిప్రాయములను నివేదించుకొననిండు. మన ఈ యుద్యమమును గూర్చి కొందరిలో అపోహలు వ్యాపించినవి. అట్లు సందేహించువారిపట్ల వారి బహిరంగ ప్రకటనల పట్ల మనము సంతసించవలయును. మన దృక్పథమును స్పష్టపరచవలయును. ఇందు మూలమున మనకు అధికబలమే సమకూరును.

మన ఈ ఉద్యమము ఈ రాష్ట్రములోని ఎనభై లక్షల ఆంధ్రులకు సంబంధించినది. జాతి, మత, వర్గ, వృత్తి వివక్షత లేనిది. మన ఈ యుద్యమము కేవలము కొన్ని ప్రత్యేకవర్గములకు సంబంధించినదిగా మార్చుటకు ప్రయత్నములు చేయబడుచున్నవి. ఆంధ్రమహాసభా కార్యక్రమము పక్షభేదపు పునాదులపై జరుగుట ఆరంభించింది. యుద్ధ పరిస్థితులు మరియు బ్రిటిషు భారతదేశములో ఆగస్టు 1942 యొక్క కాంగ్రెసు ఉద్యమములో పరిణమించిన రాజకీయములలో లాభము పొందుచు కమ్యూనిస్టుపార్టీవారు తమ పక్షమును బలపరచుకొనుటకై ప్రయత్నించ నెందలిడిరి.

కమ్యూనిస్టుల ఎత్తుగడలు

కమ్యూనిస్టు పార్టీవారు ఆంధ్రమహాసభా కార్యకర్తల పేరుతో ప్రజానీకములో చొచ్చి ఆంధ్రమహాసభ కార్యక్రమము పేరుతో తమ పార్టీ కార్యక్రమమును సాగించుటధానము ఏర్పరచుకొనిరి. కమ్యూనిస్టు పార్టీవారి ఈవిధానముయొక్క పరిణామమే జాతీయ పక్షమువారి తటస్థవిధానము. వారితో ఏ పార్టీకి సంబంధించని ఆంధ్రమహాసభా ముఖ్యకార్యకర్తలెందరో ఏకీభవించి పదకొండవ మహాసభలో తాము పాల్గొనవలసి యుటయే ఉచితమని భావించిరి. ప్రాథమిక సభ్యత్వ దరఖాస్తు ఫారములను అందజేయుట ఆశయము మొదలుకొని ఇంకవరకు వారవల బింబిన పద్ధతి మీకందరకు తెలిసియున్నది. ఆంధ్రమహాసభలో కలిగిన ఈచీలికలను మన మెన్నడు హర్షించజాలము. రాజీకు గుర్చుటకై ఇతర ప్రముఖ నాయకులు ఎంతయో కృషి సల్పిరి. ఈ సందర్భములో మేమువలంబించిన దృక్పథమేమనగా ఆంధ్రమహాసభకు బయట అఖిలభారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమపార్టీకే విశ్వాస పాత్రులుగా నుండుచు కాని ఆంధ్రమహాసభకు విశ్వాస పాత్రులుగానుండి ఆంధ్రమహాసభా క్రమశిక్షణకు లోబడియుండజాలరు. కాంగ్రెసువంటి గొప్ప సంస్థయొక్క క్రమశిక్షణకు లోబడియుండనట్టి కమ్యూనిస్టుపార్టీకి అనుబంధకులైనవారు మన ఆంధ్రమహాసభా క్రమశిక్షణకు లోబడి యుండగలరని నమ్ముట కేవలమొక భ్రమ కాని వారు కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వము వదలుకొని ఆంధ్రమహాసభ కార్యకర్తలుగా పనిచేయుటకై మేము సూచించిన రాజీమార్గములను నిరాకరించిరి. కనుకనే ఆంధ్రమహాసభలో చీలిక లుండగూడదను ముఖ్యోద్దేశముతో శ్రీయుత మాడపాటి రామచంద్రరావుగారు చేసిన సూచనలు అంగీకరించి రాజీకై తనుప్రయత్నములు సలిపితిమి. ఉభయపక్షముల వారిలో ఎన్నుకొనబడిన ప్రతినిధులందరి సమష్టి సమావేశముగా 12 వ ఆంధ్రమహాసభ ఉండవలయునను సూచనను మేము అంగీకరించితిమి: మహాసభ కార్యక్రమము, తీర్మానాలు సరియైన పద్ధతులపైన అనరణయుండు పెట్టబడుచున్నవా లేదా అను విషయమును పరిశీలించి శాసించుటకు జనరల్ పార్టీ, జాతీయపక్షము. కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులుగల ఒక కమిటి స్థాపించి దానికి సర్వాధికార మందవలయునని సూచించితిమి. అనగా కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వము వదులుకొని ఆంధ్రమహాసభా కార్యకర్తలుగానే యుండవలయునను మా దనను ఉపసంహరించుకొని ఆంధ్రమహాసభవారిట కమ్యూనిస్టు కార్యక్రమమును నడపకుండునట్లు చేయవలెనని. కాని మన కమ్యూనిస్టు మిత్రులు మా ఈ సూచనలను నిరాకరించిరి. ఈ విధముగా రాజీప్రయత్నములు విఫలమైనందుకు నేను నా సంతాపము తెలుపుచున్నాను.

ఆంధ్రమహాసభ పునరుద్ధరణ

ఆంధ్రమహాసభను సక్రమ పద్ధతులపైన నడుపు బాధ్యత మన అందరిపైనున్నది. మనలగురించి నానావిధములను దుష్ప్రచారము జరుగుచున్నది. జమీందారులు పెట్టుబడిదారుల పతందారుల అత్యాచారములను బలపరచుటకు ఏర్పడిన సంస్థయని ప్రజలకు దుర్బోధ చేయబడుచున్నది. మనము పోటీసంస్థ స్థాపించి దేశమునకు అప్పజెప్పుము చేయుచున్నామని దేశీయులలో అపోహలు కలిగింపబడుచున్నవి. వారు ఆరోపించిన నేరములు మోపిన నిందలు చేసిన ప్రచారము కేవలము సత్యదూరము, నిరాధారములేగాక కుతంత్రయుక్తముగా నున్నవి. మన భావి కార్యవిధానమే నా యీ ఖండనను రుజువు పర్చగలదు.

మన జాతీయత అనగా జమీందారీలేక పెట్టుబడిదారీ విధానమును బలపరచనదికాదు. ఇది సాంఘికముగా ఆర్థికముగా రాజకీయముగ స్వాతంత్ర్యమునకై పాటుబడుచున్నది. సాంఘికముగా ఆర్థికముగా సంఘమునకు స్వాతంత్ర్యము లభించినది రాజకీయ స్వాతంత్ర్యము అనునది ఒక్క అర్థములేని పదము. కాని రాజకీయ స్వాతంత్ర్యము లభించినచో సాంఘిక ఆర్థిక స్వాతంత్ర్యములు లభించగలవని మనము నమ్మజాలము. భారతదేశ జాతీయవాదులు దానికై పోరాటము సల్పుచున్నారు. మన జాతీయత వారి పోరాటముతో పేరు కాజాలదు. ప్రజల స్థానికసమస్యలను తీసికొని స్థానికముగ చిన్నచిన్న యుద్ధరంగముల నెలకొల్పుటచే మనము మన రాజకీయాందోళనకు పోషదమివ్వజాలము. ఈ యుద్ధరంగములు ప్రజలలో వాంఛనీయమగు చైతన్యము కలిగించుటకు మారు ఆశాంతి అరాచకమునకు దారితీయును. సరియైన చైతన్యము క్రమవికాసమువలన లభించునట్టి విషయము. ఈచైతన్యము మహాత్మా గాంధీగారు మనకు చెవినిల్లు గట్టుకొని బోధించుచున్నట్టి నిర్మాణ కార్యక్రమము వలనే ప్రాప్తించును. మనము రాష్ట్రపు బయటివారి ఏలాటి ఆజ్ఞలకు అనుమతికి లోబడియుండజాలము.

భారతదేశమునకు స్వాతంత్ర్యము లేనిదే ప్రపంచశాంతి కలుగనేరదు. భారతదేశ స్వాతంత్ర్యముతో భారతదేశ సంస్థాన ప్రజలకును మనకు, సహజమగు అనినా భావసంబంధము కలదు. సంస్థానములపై బ్రిటిషు సర్వాధిపత్యము ఉన్నంతవరకు, బాధ్యతాయుత ప్రభుత్వము మనకు లభించునని నమ్మజాలము. సంస్థానములపై బ్రిటిషు సర్వాధిపత్యమున్నంతవరకు భారతదేశమునకు స్వాతంత్ర్యము దుర్లభము. ఇప్పటి సంస్థానాధీశులు భారతదేశ స్వాతంత్ర్యమునకు అనుకూలురని ప్రకటించినందుకు మన సంతసము తెలుపుచున్నాము. ఈ విషయములో ప్రముఖ సంస్థానమగు మన హైదరాబాదు ఇతర సంస్థానములకు మార్గదర్శి కావలయునని నాకోరిక.

మన రాజకీయ సంస్కరణలు

ప్రభుత్వమువారు ప్రకటించిన రాజకీయ సంస్కరణలు, ప్రజాస్వామ్య ప్రభుత్వమునకు ఎంతవరకు సాయకారియగును. మన రాజకీయ సంస్కరణలు ప్రస్తుత యుద్ధమునకు పూర్వము ప్రకటింపబడినవి. ఈ యుద్ధము ప్రపంచమంతటి ప్రజాస్వామ్య స్థాపనకై చేయబడుచున్నదని నిశ్చయించినవారు చెప్పుచున్నారు. మన ప్రభువర్గీయులు మిత్రమండలికి చెందిన బ్రిటిషువారికి విశ్వాసపాత్ర స్నేహితులు కావున మనమునూడ ప్రజాస్వామ్య సిద్ధాంతములపై సంస్కరణ గానించుటకు ప్రయత్నమును కోరుట విధిగా తలంచుచున్నాను.

యుద్ధానంతర పునర్నిర్మాణము

దారిద్ర్యము, దుర్గతి, అవిద్య, వీనిని నిర్మూలించు ఉద్దేశముతో మనమందరము ఏకీభవించువారమే. దీనికై ఒక ప్రణాళిక అవసరము. కట్టుకిట్టముతో తయారుచేయబడిన ఒక ప్రణాళికను ప్రజలనెత్తిపై మోపి వారి జీవితవిధాన పరిమాణమును వృద్ధిచేయ ప్రయత్నించవచ్చును కాని దానివలన ప్రజలు తమ స్వాతంత్ర్యహక్కు కోల్పోయెదరు. అటుతరువాత ఆ ప్రణాళికవలన కలుగు భౌతికాభివృద్ధి అంత లాభకారి కాదు. ఈసమయమున ప్రభుత్వతత్త్వములోనే కొన్ని ముఖ్యమగు మార్పులు అత్యవసరము. ఈమార్పులు లేకయే ప్రభుత్వము సాంఘికసేవకై ప్రయత్నించిన యెడల ప్రజల జీవితవ్యవస్థ లన్నిటిపై నియంత్రిత్వములోని నిర్బంధము లేర్పడును. అట్టి నిర్బంధము లేర్పడినచో ప్రభుత్వ ప్రణాళిక విజయవంతమగుటకు ప్రజల సహకార మవసరమో అది ప్రభుత్వమునకు దుర్లభమగునని నేనీ పేర్కనండి చాటుచున్నాను. ప్రభుత్వము తమ ప్రజలపై ఎంత తక్కువ అధికారము చలాయించిన అంతమంచి దనపించుకొనును. ప్రజల సహకారము, ప్రభుత్వములో ప్రజల ధ్వనిలేకుండా ప్రజలపై ఎంత ఎక్కువ అధికారము చూపిన అంత సంకరమునకు తావు కలుగును. కావున యుద్ధానంతరపు పునర్నిర్మాణ ప్రణాళికలో రాజకీయముగా ప్రజలకు తగుస్థానము, తగు అధికారములు ఉండునట్లు చూచుటకు నేను ప్రభుత్వము వారితో మనవి చేయుచున్నాను.

యుద్ధము ఆరంభమై అయిదు సంవత్సరములు దాటినప్పటికిని ముఖ్యాతిముఖ్యమైన ఆహారసమస్య ఇదివరకు పరిష్కారముగాక అట్లే యున్నది. ఒక ప్రక్కన ధాన్యసంగ్రహణము ధరల నిర్ణయము యొక్క విధానమును గురించి పండించు రైతులు అసంతృప్తులై యుండ మరొక ప్రక్కన ధాన్యము అందుపాటులో లేదనియు, ధరలు హెచ్చుగా నున్నవనియు వినియోగించుకొనువారు అసంతృప్తులై యున్నారు. పంటను పండించు రైతుకు గిట్టు నిర్ణీత ధరలకును వినియోగించుకొను ప్రజలు ఇచ్చు ధరలకును మధ్య చాలా వ్యత్యాసము కలదు. నిర్ణీత ధరలకూడ రైతులకు సక్రమముగా లభించుటలేదని అధికసంఖ్యాకులగు రైతులు మొరలిడుచున్నారు. ప్రభుత్వమువారి ఆహార విధానము అమలులో పెట్టుటకై సంబంధముగల ప్రభుత్వోద్యోగులలో తగినంత కార్యకౌశలము సామర్థ్యము లేదని ఋజువైనది.

రైతుల విషయములోగాని కార్మికుల విషయములోగాని ఆంధ్రమహాసభ జాగీర్దార్లు జమీందారులు భూస్వాములు చేసే అన్యాయములను అక్రమములను సహింపజాలదు. అది పరస్పర సంఘర్షణలను ప్రోత్సహించును. కాని అత్యాచారము జరుగునేని రైతులకు కార్మికులకు తప్పక సహాయపడును. ఆంధ్రమహాసభ యిరుపక్షములవారిలో సామరస్యము కుదిరించ ప్రయత్నించును. ఇందులో యెక్కువ బాధ్యత జాగీర్దారుల జమీందారులపై నున్నది. కొలము అతిత్వరితముగా మారుచున్నదని వారును గ్రహించవలెను. భావిశాలములో తమ గౌరవమును తమ అస్తిత్వమును కాపాడుకొన వలయునన్నచో తమ నడవడిని మార్చుకొనవలయును.

కార్మికులు

పరిశ్రమల యభివృద్ధితో కార్మికుల సమస్య ప్రాముఖ్యత వహించుట సహజము. కార్మికులు తమ సంఘములు స్థాపించుకొనినచో కర్మాగారముల యజమానులు ఆ సంఘములను ఒప్పుటలేదు. అందువలన నోటా కలుగుచున్న చిక్కులు విషయం దక్కకి నిశిదమే కాని మొన్నమొన్నటే మన శాసనసభివారు చట్టమును అంగీకరించినారు. సర్వదా ముగా యీ చట్టమును అమలులో పెట్టుటకై నేను ప్రభుత్వమును కోరుచున్నాను. కర్మాగారముల యజమానులను కోరునదేమనగా వారు కార్మికులను తమ సులాములుగా తలచుటకు బదులు తమను తాము కార్మికుల దాసులుగా భావించవలయును.

సాంఘిక విద్యాసమస్యలు

స్త్రీలు విద్యార్థులు వారిజనులు మాతృభాష మద్యపానము మొదలగు అనేక సాంఘిక విషయముల గురించి కడు దీక్షతో ప్రయత్నములు సల్పవలయును.

మహాసభ నిర్మాణము

ఆంధ్రమహాసభ పునరుద్ధరణ పేరుతో మనము కొన్ని తీర్మానములు గావించి చల్లగా యిదంతకు చేరకొనుట కాదు. మనము మనపై యెక్కువ బాధ్యత మోపుకొనుచున్నాము. ఆంధ్ర మహాసభ నిర్మాణమును గట్టిపరచుటకు మన ప్రధాన కర్తవ్యము. దీనికై యుపక కార్యకర్తలు త్యాగబుద్ధితో తమ సమయమునిచ్చి యెక్కువ దీక్షతో పనిచేయవలయును. మన తెలంగాణములో ధనవంతులకు కొంత లేరు. కాని వారికి యీలాటి ప్రజా కార్యములలో తమ ధనమును వెచ్చించే అలవాటు యిదివరకు కలుగలేదని చెప్పవలసి చింతిల్లుచున్నాను. మన మింతవరకును ఆంధ్రమహాసభనిధి ప్రోగుచేయజాలక పోవడము మిక్కిలి విచారకరము. ఇదు కొరకు నేను మనరాష్ట్రములోని ధనవంతులను ఉదారబుద్ధితో ఆంధ్రమహాసభనిధికి విరాళము లొసంగవలదని హృదయపూర్వకముగా ప్రార్థించుచున్నాను.

మన ఈ ఉద్యమములో నాయకత్వ లోపముండిన సవరించుకొన వలెనన్న విద్యావంతులను యువకులు, మేధాసంపన్నులు ముందడుగువేసి మనరాష్ట్రములోని జాతీయశక్తులను సమీకరించి ఉద్యమమును బలపరచవలెను. దేశ సౌభాగ్యము నకై తమ సర్వశక్తులను వినియోగించవలయునని కోరుచున్నాను.

ఖాదీ పంచాయతీలు

ఆదవాని, మార్చి 20: బొంబాయి రాయలసీమ మద్యనిషేధ నిధివారు ఆదవానిని కేంద్రంగా పెట్టుకొని పనిచేస్తున్నారు. ఆదవానిలో 300 రాట్నాలను చేయించి, పంద పెద్దకడబూరు కేంద్రానికి, పంద ఊరవకొండ కేంద్రానికి, పంద కుటిమద్ద కేంద్రానికి పంపిణీ చేస్తున్నారు. పై కేంద్రాలలో ఖాదీ పంచాయతీలను ఏర్పాటుచేసి గాంధీమహాత్ముని నూతన నిర్మాణ కార్యక్రమం ప్రకారం పనిసాగిస్తున్నారు.

చిత్తూరులో పాలకొరత

చిత్తూరు, మార్చి 19: చిత్తూరు కోలప రేటివ్ మిల్క్ సొసైటీవారు పట్టణవాసులకు పాలిచ్చుటకు పాలుసప్లయి చేయజాలకున్నారు. సప్లయి చేయబడే పాలు పనకటి మాత్రమే గా లేవు. పూర్వం పాలు సరిపడ సర్వశాలల్లోనూ దొరుకుతూ ఉండేవి.

కోలా
నూతన హైర్‌టానిక్
తలవెంట్రుకలనుపెంచును

'పి. ఎస్. జి.' సెంట్రిఫ్యూగల్
పంపులు



అన్నివిధములయిన
నీటి సరఫరా స్కీములకు.

వివరములకు:
పి. ఎస్. జి. & సన్సు ఛారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్
పీలమేడు, : : కోయంబత్తూరు.



స్టానిస్ట్రీట్ సాలిడ్ డెంటిఫ్రయిస్‌తో
వాటిని తెల్లగా నుంచుడు.
స్మిత్ స్టానిస్ట్రీట్ అండ్ కో. లిమిటెడ్.
కలకత్తా - బొంబాయి - మద్రాసు - కరాచి - లక్నో - అమృతసర్.

క్రియోమాల్

మొండిదగ్గులను కుదుర్చును
సామాన్య శైత్యములకు, బ్రాంకైటీసునకు, ఉబ్బసమునకు, కోరింతదగ్గునకు, మరి యితర దగ్గులకు ఈ మందు అమోఘంగా పనిచేయును. ఇది ఇంగ్లీషు ఆయుర్వేద ఔషధములచే తయారుచేయబడి వెంటనే గుణమిచ్చును. మంచిరుచిగలదగుటచే చిన్నపిల్లలు ఎగబడిత్రాగెదరు. పైగా ఏమాత్రం అతీర్తము చెయ్యదు. వెంటనే మీకెమిస్టువద్దనుంచి ఒకసీసా కొనండి.
ది కరమాల్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
బొంబాయి 14.
ఫోను: 61413. టెలిగ్రాములు: కరాలైన్.

CREOMOL
FOR COUGHS & COLDS



సుబ్బమైన సౌందర్యమును
కావాలకొనుటకు
కాంతి సోప్పు
21/5
పెట్టె 5 అణా 5 మిల్స్. లి., బొంబాయి. 15
సేల్సు డిపో: 158 బి, బ్రాడ్వే, జి. టి., మదరాసు.



ది గ్రామఫోన్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

"హెచ్. ఎం. వి." గ్రామఫోన్ వ్యాపారులందరివద్ద దొరకును.



శక్రసంజీవి

వీర్యమును గట్టిపరచి, మూత్రముతో వీర్యనష్టము కాకుండ కాపాడును.

హా 1/4 రు 1-0-0. హా 1/2 రు 2-0-0.

మోడల్ ఫార్మసీ ఏలూరు.
పాత్రయిటర్సు వేంకట్రామ అండ్ కో

ఎవరో ఒకరు అనాలోచితంగా మాట్లాడుతారు

అటువంటివాటిని నిశ్చేష్టులు నేర్పుగా ఒకదాని కొకటి కలిపి సమాచారం గ్రహిస్తారు.

ఈ అనాలోచిత సంభాషణలవలన ఆ మరుసటివారంలోనో, నెలలోనో వేలకొలది రూపాయల ఖరీదుచేసే ప్రధాన సివిల్ సప్లయిలను—కొందరి ప్రాణాలను సయితం—భారతదేశం కోల్పోతుంది.

శత్రువుల గూఢచారులు మనమధ్య వుంటున్నారు. వారికి తెలివితేటలు లేవనిగాని, ఓపిక లేదనిగాని అనుకోకండి. చిన్నచిన్న కాగితపుముక్కలమీద తెలిసీతెలియని అక్షరాలను సయితం అతికించి సమాచారం సేకరిస్తారు. ఢిల్లీవంటి ప్రదేశాలలో టెలిఫోన్ సంభాషణలను రహస్యసాధనాలతో వింటారు. బొంబాయివంటి స్టేషనులలో చిరిగిపోయి సగం కాగితంవున్న వుత్తరం దొరికితే దానిని ఉపయోగిస్తారు. లేదా, కలకత్తాలో ఒక హోటలులో ఎవరో మాట్లాడుకొంటూవుండే ప్రక్కనే వుండి వింటారు. ఇవన్నీ కలిపి ఊహించిచూస్తే బర్మాలో ఒక మిత్రసైన్యం ఏమిచెయ్యనున్నదో తెలిసిపోవచ్చు. లేదా, కరాచినుంచి ఒక కాన్వాయ్ నౌకాదళం ఎప్పుడు బయలుదేరుతుందో తెలిసిపోవచ్చు.

శత్రువుల చెవులు నిక్కపొడుచుకొనివుంటాయి సుమా, జాగ్రత్త!

శత్రువులకు ఉపయోగపడగలదనుకొనే ఏ విషయాన్నిగురించికూడా నోరు విప్పకూడదని నిశ్చయించుకోండి. సైన్యాల ప్రయాణాలు, యుద్ధపాదరక్షలు, నౌకలరాకపోకలు గురించి ఎప్పుడూ చర్చించకండి.

ఇట్లా చెయ్యడంవలన మీరు నౌకలను, వాటి కులను రక్షించగలరు. మన నౌకామార్గాలకు మీరు రక్షకులుగా పని చేస్తున్నారన్నమాట. సివిల్ సప్లయిలు సురక్షితంగా రాగలవని మీరు ధీమా కలిగిస్తున్నారన్నమాట.

జేతీయ యుద్ధరంగంవారి ప్రకటన

AAA 1342 IG

మీరుమాత్రం నోరుమూసికొనండి

కొన్లేటిముంపు ఆకట్టాలి

రైకిలూరుతాలూకా రైతుసంఘ తీర్మానం

కైకలూరు తాలూకా మొదటి రైతు మహాసభ ఈ 15 న చినురకోటలో ముక్కామల నాగభూషణంగారి అధ్యక్షతను జరిగింది. సభావరణలో వ్యవసాయ శాఖవారిచే వ్యవసాయప్రదర్శనం ఏర్పాటు గూడా జరిగింది. కాట్రగడ్డ రాజగోపాలరావుగారు మన రాష్ట్రంలో వెంటనే నాగార్జునికి కనీసం ధరలు నిర్ణయించాలనీ, ధాన్యసేకరణకు ప్రభుత్వమే పూనుకోవాలనీ చెప్పారు. ముక్కామల నాగభూషణంగారు (అధ్యక్షులు) ఈ తాలూకాలో కొల్లేటిముంపులవల్ల ప్రతి సంవత్సరమూ వేలకొద్దీ ఎకరాల్లో పంటలు నష్టం అయిపోతున్నాయనీ, ముఖ్యంగా ముంపు నివారణ విధానాలను అమలు పరచాలనీ, దాదాపు 60 గ్రామాల్లో వేలకొలది ఎకరాలకు సంబంధించిన పెదలంక మురుగునివారణ స్కీమును వెంటనే పూర్తిచేయాలనీ, రెండు సంవత్సరాలవాడు యీ మురుగునివారణకై ప్రభుత్వం 8 లక్షల రూపాయలు మంజూరు చేసి ఉన్నప్పటికీ ఇంకా అమల్లోకి రాకపోవటం చింత్యమనీ, ఇలాగే పెదకొమ్మిలేరు, పోలరాజు డ్రెయిన్, లావలా మొదలగు ముంపు నివారణ స్కీములను కూడా వెంటనే పూర్తిచేయాలనీ చెప్పారు.

ప్రతిసారీ కైకలూరు తాలూకాకు వాళ్ళవాపంటకు నీరు సప్లయి చేయాలనీ, తాలూకాలోని ఇరిగేషన్ సౌకర్యాలు (శీతవల్లి కొత్తకాల్వ మొదలయినవి) కల్గించాలనీ, ధాన్యానికి పురిక్కగ్గిరే బస్తాకు 11 రూపాయలు ధర ఇవ్వాలనీ, తీర్మానించారు.

మురుగునీటి వనర్లు

దివితాలూకా రైతుసభ

తొండ్రవ దివితాలూకా రైతుమహాసభ ఈ 15 న వాగాయతిప్పలో శ్రీబండ్ల రామలింగయ్యగారి అధ్యక్షతను జరిగింది. కాట్రగడ్డ రాజగోపాలరావుగారు ప్రారంభోపన్యాసం చేశారు. కాట్రగడ్డ నారాయణరావుగారు జెండా వెగరేశారు.

మన దేశంలో సాగుకు లాయకు అయి కూడా సాగుకాకుండా బంజరుగా పడి ఉన్న భూమి పదికోట్ల యకరాలుఉంది. యుద్ధం ప్రారంభం అయ్యాక అధికాహారోత్పత్తి స్కీములకింద యాభైలక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. అందుచేత ఎక్కువ పన్నులు సాగు అయ్యేందుకువీలు నీటిపారుదల సౌకర్యాలను అభివృద్ధిపరచాలనీ ప్రస్తుతం సాగు అవుతూన్న భూమిలో కూడా పంట నష్టపడకుండా ఉండడానికి మురుగునీటి వనర్లు ఏర్పరచాలనీ, దివితాలూకాలో గుండేరు, అయినంపూడి మురుగు స్కీములు ప్రధానమైనటువంటివనీ, యీ స్కీముల్ని వెంటనే అమల్లోపెట్టాలని ఆందోళన చేయమనీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు చెప్పారు. అధ్యక్షులు రామలింగయ్యగారు సమష్టి ఉపయోగంకోసం అనాదిగా ఏర్పడ్డ పుంతలూ పోరంబోకులూ డొంకలూ చెరువులూ మున్నగు సాముదాయిక భూములను జమీందార్లు ఆక్రమించరాదన్నారు.

సత్తెనపల్లి జలాధారాలు

ప్రభుత్వానికి తాలూకా రైతుల విజ్ఞప్తి

సత్తెనపల్లి తాలూకా రైతుల సభ కోసూరులో ఈ 14 న వానిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగింది.

కోసూరు, ఇసుకవాగు, భృగుబండ, సీతారాంపురం, కోట నెమలిపురి ప్రాజెక్టులు, కస్తల పంపింగ్ స్కీములను వెంటనే అమలుజరపాలి. జటపల్లి ప్రాజెక్టును యుద్ధానంతర పునర్నిర్మాణం ప్లానులో వుదహరించాలి. గణపవరం, బలిజేపల్లి చెరువులకు సప్లయి చానల్స్ తీసి ఆదనపు సాగుకివ్వవలెను. పాడు, నర్సాయకుంట, నార్నెపాడు, వీరన్నకుంటలను తూములు పెట్టుకోటానికి అనుమతించాలి. ఫారెస్టులో కోస్లూరు 'రెడ్డిచెరువు' ను పల్లపు సాగుకు ఇవ్వమనీ తాలూకాలో పశువుల ఆస్పత్రి ఏర్పరచి ప్రత్యేక డాక్టరును ఏర్పరచాలనీ ప్రభుత్వాన్ని కోరతూనూ, వ్యవసాయపనిముట్లు, ఎరువులు, అప్పులు ఉదారంగా ఇవ్వాలని వ్యవసాయ శాఖవారిని కోరతూనూ తీర్మానించారు.

అగ్నిప్రమాదం

మదనపల్లి, మార్చి 19: మదనపల్లెకు సమీపంలో మాచిరెడ్డిగారి పల్లెలో పడమ అమ్మ శెట్టి వీధిలో బాగలిపెట్టి వడలు చేస్తూండగా కాగేనూనె అంటుకుంది. 15 ఇళ్లు పరశురామప్రతీతి అయినవి. నిలవచేసిన చింతపండు, ధాన్యం, దాచుకున్న కరెన్సీ షూమారు 10 వేల నష్టమైనవనుకుంటున్నారు.

రాజమండ్రి, మార్చి 20: ఇక్కడికి సమీపంలోని ధవళంకలో ఈ 19 న అగ్నిప్రమాదం జరిగి 70 శాతానికి నష్టం అయినవి.

పత్రికారచయితల సమావేశం

చిత్తూరుజిల్లా సంఘస్థాపన

మదనపల్లి, మార్చి 19: చిత్తూరుజిల్లాలోని పత్రికారచయితలు ఈ 18 న ఇ. ఎస్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సమావేశం అయి జిల్లా పత్రికారచయితల సంఘాన్ని స్థాపించారు. శ్రీ ఇ. ఎస్. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షులుగానూ, శ్రీ కె. సుబ్బరామప్పగారు కార్యదర్శిగానూ కార్యవర్గం ఎన్నిక అయింది.

చెన్నపట్నానికి కట్టెల సప్లయి

కడప, మార్చి 17: జిల్లాకలెక్టరు ఎం. ఆర్. బంగారాగారి అధ్యక్షతను ఇవాళ జిల్లాలోని రెవెన్యూడివిజనల్ జిల్లాఫారెస్టు ఆఫీసర్ల సమావేశం జరిగింది. 1945-46 సం॥ ఈ జిల్లాకు కట్టెలు ఎంత కావాలో చర్చించబడి, కోటాలు నిర్ణయింపబడినవి. చెన్నపట్నానికి 1945-46 సం॥ 33000 టన్నుల కట్టెలు సప్లయి చేయటానికి తీర్మానించారు.

యాదవ సంఘం

తెనాలి, మార్చి 24: ఈపట్నం యాదవ సంఘంవారు 20 తేదీన శ్రీ తా. శ్రీరాములుగారి అధ్యక్షతన సమావేశమై జిల్లా సంఘమును తిరిగి స్థాపించ నిశ్చయించారు.

చేనేత మహాసభ

నెన్నూరుపట్రి చేనేత పారిశ్రామికుల రెండవ మహాసభ ఏప్రిల్ 6, 7 లలో రామచంద్రపురం తాలూకా మండపేటలో జరుగుతుంది. ఈ 13 న హనస్ బాదాలో జరిగిన సభలో పలుకుబడిగల ఆహ్వానస ఘానికి శ్రీ జి. చిట్టిరత్నంగారిని అధ్యక్షులుగా ఏర్పాటుచేశారు.

ఉత్తరవిశాఖ ఔమనివారణ నిధి

కాకినాడ పట్టణ విద్యార్థి కాంగ్రెసువారు పైనిధికి గాను 130-4-6 వసూలు చేశారు. వివేకానంద లాడ్జి తరఫున పి. బాబులురెడ్డిగారు ఇచ్చిన రు 40 లు మొత్తం కలిపి 170-4-6 ను ఉత్తర విశాఖ విద్యార్థి కాంగ్రెసు ఔమ నివారణ సంఘానికి పంపారు.

కలరా

నిడుబ్రోలు, మార్చి 19: పాతపాన్నూరులో కలరా ముగ్గురికి తగిలింది. ఒకరు చనిపోయినారు.

గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం ఫిర్కా కృష్ణాపురం, చెనుమర్రు, వీరంకి, అయినపూరు, కపిలేశ్వరపురం, వీరంకి లాకు గ్రామాల్లో కలరా ప్రారంభం అయిన వెంటనే డా॥ డి. హెచ్. చంద్రగారు హోమియోపతిక్ మందులు ఉపయోగించి వైద్యంచేశారు. అంటువ్యాధి నివారణసంఘాలు ఏర్పరచబడినవని.

అపమృత్యువు

గుడ్లపల్లేరులో జయలక్ష్మి విలాస్ రైస్‌మిల్లు ఏజెంటు జూపూడి రామారావుగారు ఈ 18 న పుల్లేరు కాలువ మీద నావదాటుతూండగా ఆకస్మికంగా నావకు జారి అపమృత్యువుపాలయినారు.

గుప్తా స్మారక సంఘం

విశాఖపట్నం, మార్చి 20: కీ॥ శే॥ కె. యస్. గుప్తాగారి స్మారక నిధి నిమిత్తము శ్రీ కంచర్ల రామబ్రహ్మంగారు అధ్యక్షులుగాను, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, కార్యదర్శి, కోశాధికారిగానూ ఒక కమిటీ ఏర్పాటైంది.

గుప్తాగారికి మృతికి సంతాపిస్తూ విశాఖ వర్తక సంఘంవారొక సానుభూతి తీర్మానం చేశారు.

గుప్తాగారి కుటుంబానికి సహాయం

చిరస్మరణీయులూ, దేశభక్తులు అయిన కీ॥ శే॥ గుప్తాగారి కుటుంబానికి ఆంధ్రులంతా విరివిగా సహాయంచెయ్యాలని కన్వీనరు శ్రీ బి. యస్. వల్లి కాన్జువరావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యాసంఘానికి ధర్మం

చిలకలూరిపేట: శ్రీ విద్యాసంఘ జనరల్ బాడీ సమావేశంలో ఇకనుండి ఈ సంఘము శ్రీ రాచమల్లు వరలక్ష్మమ్మ చిలకలూరిపేట విద్యాసంఘముగా వ్యవహరించవలెనని నిర్ణయించారు. వరలక్ష్మమ్మగారి కుమార్తె కన్నయ్యశ్రేష్ఠి, రంగనాయకులుశ్రేష్ఠి, సీతారామయ్యశ్రేష్ఠి, గారలు 10 వేల రూపాయలు స్కూలుకు పిక్సెడు డిపాజిటుగా ధర్మంచేశారు.

హైస్కూలుగా వర్ధిల్లితే మరి 5 వేలిస్తామన్నారు. ఈ వరకే 20 వేల రూపాయలు వెచ్చించి హాస్టలు కట్టించారు. త్వరలోనే హైస్కూలు చేయవలెనని యత్నిస్తున్నారు.

వస్త్రవ్యాపారి సమ్మేళనం

ఆంధ్రరాష్ట్రానికి ఈ సమ్మేళనం బెజవాడలో ఏర్పాటైనది. సమ్మేళనము నకు సభ్యత్వ బలం కలిగించడానికి రాష్ట్రములో ప్రచారం జరుగుతున్నది. బెజవాడలో ప్రధానకార్యస్థానము, మదరాసులో కేంద్ర సంఘము పెడతారు.

హిందుస్తాన్ వర్షాతపాలు

మార్చి 24 న ఉదయం 8 గం॥కు

		క. క. వ.
అలహాబాద్	...	97 69 —
బొంబాయి	...	93 77 —
కలకత్తా	...	98 73 —
కాన్పూర్	...	96 65 —
కటక్	...	103 74 —
డార్జిలింగ్	...	59 46 —
ఢిల్లీ	...	95 65 —
జబల్పూర్	...	97 64 —
డేరాదూన్	...	88 57 —
కరాచీ	...	85 73 —
లాహోరు	...	88 64 —
లక్నో	...	97 65 —
నాగ్పూర్	...	105 74 —
పాట్నా	...	93 67 —
పెషావర్	...	82 56 —
షిల్లాంగ్	...	71 54 —
సిమ్లా	...	64 51 —
మద్రాసు	...	91 75 —

గ=గరిష్ఠము, క=కనీసము - ఎండ వేడిని తెలుపును. వ=వర్షము.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 27:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు టిలో ఆ పేరు వెల 60-0-0 వేరుసెనగ మూనె (ఇంగ్లీషు కాంది 500 పౌను గంది) 1-కి తెక్కురకం 150-0-0 ఎక్సు పెర్ల్ (పేర్ల్ టాక్సులో నహా) 160-0-0 పెంకాయమూనె 33 పౌనుగల డబ్బా 1-కి 20-0-9 కొబ్బరికాయలు (పిలోనరకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: అముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాంది 500 పౌనుల గంది 200-0-0. చక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసం 1-కి (ఎల్లరదర) 50-0-0 పెట్లా బంగారు తులం 72-4-0. పీకువెండి తులము 100-కి (రెడి) 130-0-0 తులం వెండి 1-కి 1-5 6 పేర్సుటాక్సు ప్రత్యేకం.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిచీలలు 1" రు. 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 3" నుండి 6" పౌను 0-4-0 నుండి 0-5-0 ఇనుము కొయ్యమర చీలలు పిలింగు 1 కి 1-0-0 చేతిపంపులు నెం. 2 స్టాకులేదు ఇంగ్లీషుచేతిపంపులు ఇండియనురకము 25-0-0; గొట్టనూతుల పంపులు 1 1/4" 1 1/2" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు 1/2" 2-0-0 కుళాయిల ఇత్తడిమూతలు 3/4" 2-8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు రు. 1/4" 22-8-0 3/4" నుండి 20-0-0 3/4" రు. 17-8-0 గాల్వనైజ్డుషీట్లు 26 బి. డబ్ల్యు. జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మలాము తీగెలు 16 వరకు బి. డబ్ల్యు. జి. పౌను 1-కి 0-7-6 నుం 0-8-0 బి. యం. యస్. అడ్డగడియ ములుమరలు 1 పౌ కి" 1-0-0. 3/4" పైగ 0-8-0 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు 3/4" నుండి 3/4" 2-8-0 యస్. బి. 3/4" పైగా 2-8-0.

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, మార్చి 26:

వేరుసెనగలు కొరోమాండల్ పప్పు — ఇండియా మార్పుకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

నిన్నటిదర	నేటి దర
పౌ. 30-15-0	పౌ. 30-15-0

దిలో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

పౌ. 30-15-0	పౌ. 30-15-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మార్చి 26

న్యూయార్కు దూది: మే 22.01 / 22.01 జూలై 21.69 / 21.69 అక్టోబరు 21.11 / 21.11 డిసెంబరు 21.02 / 21.02 జనవరి 20.96 / 20.96 మార్చి 20.91 / 20.91 మే 20.8) 20 82 జూలై 20-55/20-60.

అక్టోబరు

మిడ్లింగ్ హోజరు	22.35
జూలై (గరిష్ఠదర)	21.72
(కనిష్ఠదర)	21 65

జూలై వాయిదా ధరలు

నేటప్రారంభం వెం	21 69
నేట ముగింపు వెం	21.69

కాంతరిడ్డైన్ తలనూనె

మేలయినతలనూనె. వెంట్రుకలకు మంచిటానిక్. దానిని వాడినచో చుండు, వెంట్రుకలు పలచనబడుట, అకాలములో తలపెరయుట, ఆగును. తదితర తల చర్మము, వెంట్రుకల జబ్బులన్నిటిని పోగొట్టును.

BENGAL CHEMICAL
కలకత్తా :: బొంబాయి
మద్రాసు యేజంట్లు:
ఎస్. దేశాయిగౌండర్ & కంపెనీ,
41. బందరుపీరి, మద్రాసు.

అయ్యో! తిరిగి వారు దగ్గు వచ్చినది!



ఖైదీ

ప్రసిద్ధిచెందిన వనువాసనగల తలనూనె.

PASSING SHOW

మీ ఆరోగ్యంకోసం
ప్యాసింగ్ షో
వాడండి

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అవి వాడితే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో

1/PS/81

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానము చారిటీసు, మదరాసు.

1944-వ సంవత్సరము డిసెంబరునెల 31-వ తేదిన సంక్షేప బాలన్సుషీటు.

మూలధనము, జవాబుదారియైన అప్పులు.	రు. అ. పై.	సొత్తులు, ఆస్తి.	రు. అ. పై.
అప్పువలసిన చిల్లరనిల్వలు వగైరా	3,191- 0- 6	స్థిరసొత్తులు	19,78,442-13- 2
బాకీలు, బోలుకంట్రాక్టర్ డిపాజిట్టు	15,613- 6- 8	వాహనములు, అమ్మవారి ఉత్సవసామానులు	42,367- 5- 1
సిబ్బందిపై సెక్యూరిటీ డిపాజిట్టు	2,512- 8- 9	పర్నీచర్, ఎలక్ట్రిక్ ఫిట్టింగులు, ప్లాంటు & మెషినరి వగైరా	27,857- 7- 9
విద్యార్థుల కాషాపైకము, యితరడిపాజిట్లు	7,850- 9- 7	అమ్మవారి ఆభరణములు	70,421- 4- 9
స్కాలర్‌షిప్‌ఫండు	3,183-15- 5	వెండి, ఇత్తడిపాత్ర సామానులు	15,179-10-11
డిప్రిషియేషన్ ఫండు	1,915-12-10	భోజనసామగ్రి వగైరాలు	2,371-13-10
ప్రావిడెంట్ ఫండు	6,103- 1- 7	చిల్లరఅప్పులు, బాకీలు, డిక్రీమొత్తములు, వడ్డీలు వగైరా	49,153-10- 8
ఎంప్లాయీస్ అండ్ వడ్డీలెక్క	9,191- 1- 0	గవర్నమెంటుబాండ్లు, ఇంపీరియల్ బ్యాంక్ ఫిక్సెడ్ డిపాజిట్లు	2,23,437- 5-10
కలవల తిరువేంగడత్తాన్ శెట్టి బాలికాపాఠశాల ఫండెడ్‌కాపిటల్ గ్రామాసేవిమెంటు రిజర్వు	30,318- 5- 3	సిబ్బందిపై సెక్యూరిటీ డిపాజిట్లు వగైరా	1,491- 2- 7
రిసర్వు ఫండ్	10,533- 3-11	కలవల తిరువేంగడత్తాశెట్టి బాలికాపాఠశాల	29,843- 4- 5
మిసలేనియస్	34,248- 7- 0	ఇరుపులొక్కం. బ్యాంకివగైరా	23,636- 0-10
మూలధనము	23,39,540- 7- 4		
రూ.	24,64,201-15-10	రూ.	24,64,201-15-10

MEMBERS OF THE COMMITTEE OF MANAGEMENT. 1. Sri C. V. Raghava Chetty, Dharmakartha & President. 2. Sri C. Venkatesam Chetti, B.A., B.L., Advocate. 3. Sri P. V. Radhakrishna Chetty, Hardware Merchant. 4. Sri N. Ramakrishna Chetty, Land-Lord & Merchant. 5. Sri A. Varadappa Chetty, Land Lord & Special Hon. Magistrate. 6. Sri C. Vasudevan, B.A., B.L., Advocate. 7. Sri T. Rajamannar Chetty, Land-Lord.

MADRAS, 22—3—45. | Y. Ramaswamayya & Co., Registered Accountants. | Sri K. R. Adinarayana Chetty, B.A., Retd. Tahsildar. Secretary.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras